
WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 195 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 10 జూలై 2025 | వెల : 2-00



## ప్రజల సేవ కోసమే
# టెక్నాలజీ

- ప్రజలకు ఉపయోగపడినప్పుడే సాంకేతికతకు సార్థకత
- ప్రజలకు వైద్య ఖర్చులు పెరిగిపోతున్నాయ్... భారం తగ్గించాలి
- పంటల సాగు మొదలుకుని... మార్కెటింగ్ వరకు రైతులకు అండగా నిలవాలి
- పేదలకూ నాణ్యమైన విద్య అందాలి... వారి భవిష్యత్ అందంగా ఉండాలి
- వివిధ శాఖల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చేపడుతున్న కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష.

స్వర్ణసాగరం అమరావతి

అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడైనా సరే తాను టెక్నాలజీ గురించి పదే పదే మాట్లాడేది ప్రజల కోసం.. ప్రజలకు మెరుగైన సేవలందించడం కోసమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వివిధ శాఖల్లో గేట్స్ ఫౌండేషన్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాకులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పర్యావరణం, ఇన్ఫ్రా, ఆర్టీజీఎస్, స్వర్ణాంధ్ర విజన్-2047, ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్ వంటి అంశాల్లో - మిగతా3లో



## రిటైర్మెంట్ తర్వాత 'రాజకీయాలకు దూరంగా'

- "రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా
- ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.
- సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉంది
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా




## చేసిన మంచినీ చెప్పరా.. దుష్ప్రచారం అడ్డుకోలేరా?
## మంత్రులపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసహనం
## క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులకు చంద్రబాబు క్లాసు

స్వర్ణసాగరం అమరావతి

మంత్రుల పనితీరు సంతృప్తికరంగా లేదని ముఖ్యమంత్రి చంద్ర బాబు అసహనం వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యేను ఉద్దేశించి వైసీపీ నేతలు నీచంగా మాట్లాడితే వెంటనే ఎందుకు స్పందించ లేదని బుధవారం మంత్రివర్గ సమావేశంలో నిలదీశారు. ఈ భేటీ మూడున్నర గంటలపాటు జరిగింది. ఎజెండా అంశాలను చర్చిం చాక.. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలపై ముఖ్యమంత్రి తన సహచరులతో మాట్లాడారు. నెల్లూరు జిల్లా కోవూరు టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అసభ్యకరంగా మాట్లాడడమే కాకుండా వాటి ని సమర్థించుకుంటూ వ్యాఖ్యలు చేస్తే వాటిని మంత్రులు, ఎమ్మె ల్యేలు సమర్థంగా తిప్పికొట్టలేకపోయారని ఆక్షేపించారు. 'తోతాపురి మామిడికి కిలోకు రూ.4 అదనంగా ఇచ్చి కొనుగోలు చేయించాం. మామిడి కొనుగోళ్లు 80శాతం పూర్తయ్యాక జగన్ బంగారుపాళ్యంలో పర్యటన పేరుతో హడావుడి చేశారు.

- మిగతా3లో

## పోలీసుల్లారా.. చంద్రబాబు రేపు మిమ్మల్ని మోసం చేయొచ్చు

- రైతుల తలలు పగలకొడతారా?
- 1,200 మందిని జైల్లో పెడతారా?
- రాష్ట్రంలో ఉంది పోలీసులా? రాక్షసులా?
- కూటమి ప్రలోభాలు,లంచాలకు పోలీసులు లొంగొద్దు
- రేపు పోలీసులను కూడా చంద్రబాబు మోసం చేయొచ్చు
- అప్పుడు కూడా నేనే మీ తరుపున పోరాటం చేయాల్సి వస్తుంది



స్వర్ణసాగరం చిత్తూరు

బంగారుపాళ్యంలో ఇవాళ పోలీసులు వ్యవహరించిన తీరును వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. రైతులను ఏదో రౌడీ షీటర్లుగా వ్యవహరిస్తూ దురుసుగా ప్రవర్తించారంటూ పోలీసులపై మండిపడ్డారాయన. 'రైతుల తలలు పగలకొడతారా? 1,200 మందిని జైల్లో పెడతారా?. రాష్ట్రంలో ఉంది పోలీసులా? రాక్షసులా?. కూటమి ప్రలోభాలు,లంచాలకు పోలీసులు లొంగొద్దు. - మిగతా3లో



## ఐఎస్ఎస్‌లో ఫుల్ బిజీగా శుభాన్షు శుక్లా!

- శాస్త్రీయ ప్రయోగాలపై ఉత్సాహం..!
- శుభాన్షు శుక్లా ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే.
- తాను చేస్తున్న శాస్త్రీయ ప్రయోగాల గురించి సమాచారం అందించారు
- తాను చాలా బిజీగా ఉన్నా
- తాము ఇక్కడికి వచ్చినప్పటి నుంచి చాలా బిజీగా ఉన్నా

## 'అక్రమ ఓటు'పై వేటు.. ఈసీ చర్యలపై వివాదం ఎందుకు?



- అనర్హులు, నకిలీ ఓటర్లతోపాటు విదేశీయులను ఈ జాబితా నుంచి తొలగించేందుకే ప్రత్యేక సమగ్ర సవరణ
- ఓటర్ల నమోదు నిబంధనలు-1960 ప్రకారం రూపొందించిన ఈ దరఖాస్తులోని అంశాలపై ఇప్పుడు వివాదం నడుస్తోంది



## చైనా మెగా డ్యామ్ నిర్మిస్తోంది

- వాటర్ బాంబ్ పేలనున్నది
- సైనిక ముప్పు కంటే ఇది పెద్ద సమస్య
- అరుణాచల్ సీఎం పెమా ఖండూ
- యార్లుంగ్ త్సాంగ్పో నదిపై ప్రపంచంలోనే అతిపెద్ద ఆనకట్ట ప్రాజెక్ట్‌ను చైనా నిర్మిస్తున్నది

## డిసెంబర్ నాటికి అమరావతి క్వార్టర్స్‌లోకి
# ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

- నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని నివాస సముదాయాలు ఏర్పాటు
- ఆగస్టులో 10 రోజులపాటు వర్షాకాల సమావేశాలు
- కృష్ణా నది వెంబడి సీఎం అధికారిక నివాసం, రాజ్‌భవన్ ఉంటాయి



స్వర్ణసాగరం అమరావతి

ఈ డిసెంబర్ నాటికి ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలు రాజధాని అమరావతి క్వార్టర్స్‌లోనే ఉంటారని ఏపీ శాసనసభాపతి అయ్యన్నపా త్రుడు అన్నారు. అమరావతిలో నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లను ఆయన బుధవారం పరిశీలించారు. అక్కడ జరుగు తున్న పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన - మిగతా3లో

## పక్కా ప్రణాళికతోనే
# జగన్ పర్యటనలు

- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నిస్తున్నారన్న మంత్రి అచ్చెన్నాయుడు
- ఐదారు జిల్లాల నుంచి జనాలను తరలించడం ఎందుకని ప్రశ్న
- పథకం ప్రకారమే రోడ్లపై మామాడి పండ్లు పోశారని విమర్శ
- పోలీసుల పట్ల భాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు



స్వర్ణసాగరం అమరావతి

వైసీపీ అధినేత జగన్ చేపడుతున్న పర్యటనలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన జగన్‌కు లేదని, కేవలం రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకే పక్కా ప్రణా ళికతో యాత్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేబి నెట్ సమావేశం అనంతరం మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో - మిగతా3లో



## ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్

- బిహార్‌లో ఎన్నికల వేళ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంచలన ప్రకటన
- అన్ని విభాగాల్లో, అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ సేవల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోంది
- రాష్ట్రంలో ఎక్కువ మంది మహిళలు శ్రామిక శక్తిలోకి ప్రవేశించి పరిపాలనలో కీలక పాత్ర పోషించేలా చూడటం ఈ నిర్ణయం లక్ష్యం

స్వర్ణసాగరం



# ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్

**పట్నా:** బిహార్‌లో ఎన్నికల వేళ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంచలన ప్రకటన చేశారు. మహిళా సాధికారతలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాలన్నింటిలోనూ మహిళలకు 35% రిజర్వేషన్లు కల్పించనున్నట్లు ఆయన ప్రకటించారు. బిహార్‌లో శాశ్వత నివాసితులు అయిన మహిళలకు ఇది వర్తిస్తుందని తెలిపారు. "అన్ని రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో అన్ని వర్గాలు, స్థాయిలు, రకాల పోస్టులకు ప్రత్యక్ష నియామకాల్లో బిహార్‌కు చెందిన మహిళా అభ్యర్థులకు ప్రత్యేకంగా 35% రిజర్వేషన్ అందిస్తాం" అని నితీష్ కుమార్ అన్నారు. అన్ని విభాగాల్లో, అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ సేవల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్రంలో ఎక్కువ మంది మహిళలు శ్రామిక శక్తిలోకి ప్రవేశించి పరిపాలనలో కీలక పాత్ర పోషించేలా చూడటం ఈ నిర్ణయం లక్ష్యమని ఎక్స్ వేదికగా ఆయన ప్రకటించారు. పట్నాలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ఈ నిర్ణయం తీసుకుంది.

**కొత్తగా యువజన కమిషన్**

అంతేకాదు.. రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వ సహకారాన్ని మరింత పెంచుతూ కొత్తగా బిహార్ యువజన కమిషన్ (%దీఅఖ్షుతీ <sup></sup>శీబ్ప్త జశీఎఎఱంంఱశీఅ%) ఏర్పాటు చేయనున్నట్లు నితీష్ ప్రకటించారు. 'బిహార్ యువతకు శిక్షణ ఇచ్చి మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించి.. సమర్థులుగా మార్చడానికి మా ప్రభుత్వం బిహార్ యువజన కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలపడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. దీనికి ఈరోజు మంత్రివర్గం ఆమోదం



తెలిపింద'ని నితీశ్ తెలిపారు.

**యువత అభ్యున్నతికి తోడ్పాటు..**

బిహార్ యువజన కమిషన్‌లో ఒక చైర్‌పర్సన్, ఇద్దరు వైస్-చైర్‌పర్సన్‌లు, ఏడుగురు సభ్యులు ఉంటారు, వీరంతా 45 ఏళ్లలోపు వారే ఉంటారు. రాష్ట్రంలోని ప్రైవేట్ రంగ ఉద్యోగాలలో స్థానిక యువతకు ప్రాధాన్యత లభించేలా కమిషన్ పర్యవేక్షిస్తుంది. రాష్ట్రం వెలుపల చదువుతున్న లేదా ఉద్యోగం చేస్తున్న బిహార్ విద్యార్థులు, కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకు పాటు పడుతుంది. రాష్ట్రంలోని యువత సాధికారత, సంక్షేమానికి సంబంధించిన అన్ని విషయాలపై ప్రభుత్వానికి సలహాలు ఇస్తుంది.

# మామిడి రైతులను ఆదుకోవడంలో విఫలం

## రాష్ట్ర ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం పోలీసుల ఆంక్షలు, ఉద్రికత్తల నడుమ బంగారుపాళ్యం పర్యటన తోపులాట, గందరగోళం

**చిత్తూరు**

మామిడి రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. మామిడిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మామిడి రైతుల కష్టాలను తెలుసుకోవడానికి చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం యార్డుకు బుధవారం ఆయన వచ్చారు. జగన్ పర్యటన ఆద్యంతం ఉద్రిక్తత, నిర్బంధాల నడుమ సాగింది. ఆయన షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి గత అనుభవాల దృష్ట్యా అధికార యంత్రాంగం అలర్ట్ అయ్యింది. భద్రతా కారణాల పేరిట 500 మంది కంటే ఎక్కువమంది పార్టీ శ్రేణులు రావడానికి వీల్లేదంటూ ఎస్‌పి ఆంక్షలు విధించారు. రోడ్డు షోకు అనుమతి ఇవ్వలేదు. అయితే, ఉమ్మడి చిత్తూరు జిల్లాతోపాటు, కడప జిల్లాలోని పార్టీ నాయకులూ ప్రతి మండలం నుంచి 15 నుంచి 20 కారుల్లోనూ, ద్విచక్ర వాహనాల్లోనూ భారీగా తరలి వచ్చారు. వారితో కలిసి కొత్తపల్లి నుంచి మార్కెట్ యార్డు వరకూ పెద్ద సంఖ్యలో వాహనాలతో జగన్ రోడ్డు షో నిర్వహించారు. బెంగళూరు నుంచి అరగొండ ఫ్లైఓవర్ వద్దకు 30 మందికే పోలీసులు అనుమతి ఇవ్వగా వందలాది మంది దూసుకొచ్చారు. దీంతో, తోపులాట జరిగింది. అనుమతి ఇచ్చిన సంఖ్య కంటే అదనంగా వచ్చిన వారిని జగన్ రాక ముందే పోలీసులు అడ్డుకొని తిప్పి పంపేశారు. ఎన్ని ఆంక్షలు విధించినా కార్యకర్తలు, అభిమానులు అడ్డదారుల్లో మార్కెట్ యార్డుకు చేరుకున్నారు. ఒకానొక దశలో మార్కెట్ యార్డులోకి అనుమతి లేదంటూ పోలీసులు నిరాకరించడంతో వందల సంఖ్యలో గేట్లు తోసుకుని రావడంతో ఉద్రిక్తత నెలకొంది. ఆంక్షలు ఉల్లంఘించి కార్యకర్తలు భారీగా తరలి రావడంతో పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జీ చేశారు. ఆ క్రమంలో కాన్వారు నుంచి చిత్తూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి విజయానందరెడ్డి జారిపడిపోవడంతో స్వల్పంగా గాయపడ్డారు. మార్కెట్ యార్డులోకి జగన్ చేరుకొనేసరికి పరిసరాలు గందరగోళంగా మారడంతో ఆయన కొద్దిమంది రైతులతో స్వల్పంగా మాట్లాడారు. అనంతరం మార్కెట్ యార్డులో మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో కిలో మామిడిని రూ.29కు కొన్నామన్నారు. కర్ణాటకలో కిలో రూ.16కు కొనుగోలు చేస్తుంటే, టిడిపి కూటమి ప్రభుత్వం రూ.12కు కూడా కొనడం లేదన్నారు. చిత్తూరు జిల్లాలో రెండు రూపాయల నుంచి నాలుగు రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రైతుల పట్ల కనికరం లేకుండా ప్రభుత్వం మామిడి గుజ్జు పరిశ్రమలకు ఊడిగం చేస్తోందని విమర్శించారు. రైతులకు పెట్టుబడి సాయం అందలేదని, వారి తరఫున తమ పార్టీ పోరాడుతుందని తెలిపారు. 'అన్నదాతా సుఖీభవ'లోనూ ఎన్నో మెలికలు పెడుతున్నారన్నారు. తాను వస్తున్నానని అభిమానులు వస్తుంటే పోలీసులు ఓవరాక్షన్ చేస్తూ ఆంక్షలు పెట్టడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పర్యటనలో ఆంక్షలు విధించడంపై ఎస్‌పి మణికంఠతో జగన్ వాగ్వాదానికి దిగారు. కాగా, మామిడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో ఈ సమస్యను జగన్ దృష్టికి తీసుకెళ్లడానికి కొంతమంది రైతులు ఆయన వచ్చే దారిలో రోడ్డుపై మామిడి కాయలు పోసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ వెంట ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నాయకులు ద్వారకనాథరెడ్డి, పూతలపట్టు సమన్వయకర్త సునీల్ కుమార్, జడ్‌పి మాజీ చైర్మన్ కుమార్ రాజా, మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి ఉన్నారు

**ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడి**

బంగారుపాళ్యం మార్కెట్ యార్డులోకి వెళ్లనీయకుండా పోలీసులు ఆంక్షలు విధించడంపై వైసిపి కార్యకర్తలు వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మార్కెట్ యార్డులోని మామిడికాయలను తొక్కి ధ్వంసం చేశారు. ఈ ఘటనను చిత్రీకరిస్తున్న ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శివపై కొంతమంది దాడి చేయడంతో మరింత గందరగోళం నెలకొంది. ఫొటోగ్రాఫర్‌పై దాడిని పూతలపట్టు ఎంఎల్ఎ కలికిరి మురళీమోహన్, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకులు జయరాజ్ ఖండించారు. బంగారుపాళ్యం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న శివను మురళీమోహన్ పరామర్శించారు.

## నా పాలనకుగాను.. నాకు నోబెల్ బహుమతి రావాలి




**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన పరిపాలనకు నోబెల్ బహుమతి రావాలని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంతరం అడ్డంకులు సృష్టించినప్పటికీ ఢిల్లీ ప్రజలకు మంచి పాలన అందించినట్లు తెలిపారు. దీనికిగాను నోబెల్ బహుమతికి తాను అర్హుడని అన్నారు. పంజాబ్‌లోని మొహాలిలో జరిగిన బహిరంగ సభలో కేజ్రీవాల్ మాట్లాడారు. 'మా ప్రభుత్వం ఢిల్లీలో అధికారంలో ఉన్నంత కాలం పని చేయడానికి అనుమతించనప్పటికీ మేం పనిచేశాం. నేను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఢిల్లీలో చేసిన పనులు, పరిపాలనకు నోబెల్ బహుమతి పొందాలని నేను భావిస్తున్నా' అని అన్నారు. కాగా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాపై అరవింద్ కేజ్రీవాల్ మడిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఆప్ పథకాలు గాడితప్పేలా వ్యవహరించారని విమర్శించారు. 'ఇన్ని ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఢిల్లీలో మొహల్లా క్లినిక్‌లను ఆప్ నిర్మించిందని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ వ్యక్తులు తమ బీజేపీ పాలిత మున్సిపల్ కార్పొరేషన్‌కు బుల్డోజర్లను పంపి ఐదు మొహల్లా క్లినిక్‌లను కూల్చివేశారు. వారికి ఏమి లభించింది? మున్సిపల్ కార్పొరేషన్ అన్ని ప్రభుత్వ మొహల్లా క్లినిక్‌లను కూల్చివేసింది' అని అన్నారు. మరోవైపు దేశ రాజధానిలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నాలుగు నెలల్లో ఢిల్లీలో పరిస్థితి దిగజారిందని అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. మొహల్లా క్లినిక్‌లను మూసివేశారని ఆరోపించారు. ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 20 వేల లీటర్ల ఉచిత నీరును తమ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వంలో ఈ పథకాలు గాడితప్పడంతో ఢిల్లీ ప్రజలు ఆప్ ప్రాముఖ్యతను గ్రహిస్తున్నారని అన్నారు.

## సీఎం మార్పు ఊహాగానాల వేళ.. ప్రియాంక గాంధీతో డీకే భేటీ



దిల్లీ: కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై రాజకీయం ఎంతకీ తెగట్లేదు. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని సిద్ధరామయ్య చెబుతున్నా.. సీఎం కావాలనే తన కోరిక అలాగే ఉందనే అర్థంలో డీకే శివకుమార్ బహిరంగంగానే పలు వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో సీఎం మార్పు అంశంపై మళ్లీ కర్ణాటక కాంగ్రెస్ నేతల్లో చర్చలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో శివకుమార్ బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీతో భేటీ అయ్యారు. అనంతరం విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఎటువంటి సమాధానం ఇవ్వలేదు. రాష్ట్రంలో సీఎం మార్పుపై ఊహాగానాలు వస్తున్న వేళ ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు త్వరలో సిద్ధరామయ్య కూడా కాంగ్రెస్ అగ్రనేతలతో సమావేశమయ్యే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కర్ణాటకలో రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటి నుంచి ప్రచారం జరుగుతోంది. ఐదేళ్ల పాలనలో మొదటి రెండున్నరేళ్లపాటు సిద్ధరామయ్య సీఎంగా ఉంటారని, ఆ తర్వాతి రెండున్నరేళ్లు డీకేను ముఖ్యమంత్రి చేయాలని వారు ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా దాన్నే విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలోనే త్వరలో శివకుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని చేపట్టనున్నారని ఇటీవల పలువురు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు బహిరంగంగానే వ్యాఖ్యలు చేశారు. శివకుమార్ సైతం ముఖ్యమంత్రి కావాలనే కోరికతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. సీఎం పదవిని ఆశించడంలో తప్పులేదు కదా.. అంటూ తన కోరికను పరోక్షంగా మరోసారి బయటపెట్టారు. దీంతో ముఖ్యమంత్రి పీఠంపై కర్ణాటక రాజకీయాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది.

## చైనా మెగా డ్యామ్ నిర్మిస్తోంది..



**ఇటానగర్:** అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు సమీపంలో మెగా డ్యామ్‌ను చైనా నిర్మిస్తున్నదని ఆ రాష్ట్ర సీఎం పెమా ఖండూ తెలిపారు. ఆ వాటర్ బాంబ్ పేలనున్నదని అన్నారు. సైనిక ముప్పు కంటే ఇది పెద్ద సమస్య అని ఆందోళన వ్యక్తం చేశారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ సంచలన విషయాన్ని పెమా ఖండు బయటపెట్టారు. యార్లుంగ్ త్సాంగ్పో నదిపై ప్రపంచంలోనే అతిపెద్ద ఆనకట్ట ప్రాజెక్ట్‌ను చైనా నిర్మిస్తున్నదని తెలిపారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయమని చెప్పారు. అంతర్జాతీయ జల ఒప్పందంపై చైనా సంతకం చేయకపోవడమే దీనికి కారణమని అన్నారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు సమీపంలో చైనా నిర్మిస్తున్న మెగా డ్యామ్‌ను అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా కట్టాల్సి ఉందని సీఎం పెమా ఖండూ తెలిపారు. అయితే చైనాను నమ్మలేమని, అది ఏం చేస్తుందో ఎవరికీ తెలియదని చెప్పారు. చైనా నుంచి ఎదురయ్యే సైనిక ముప్పు కంటే చాలా పెద్ద సమస్యగా తనకు అనిపిస్తున్నదని అన్నారు. మరోవైపు 137 బిలియన్ల డాలర్ల వ్యయంతో 60,000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్రపంచంలోనే అతిపెద్ద జలవిద్యుత్ ఆనకట్టను చైనా కట్టడం వల్ల అరుణాచల్‌లోని తెగలకు, అస్తిత్వానికి, జీవనోపాధికి ముప్పు కలుగుతుందని పెమా ఖండూ ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇది చాలా తీవ్రమైనది. ఎందుకంటే చైనా దీనిని ఒక రకమైన 'వాటర్ బాంబు'గా కూడా ఉపయోగించుకోవచ్చు' అని అన్నారు. ఒకవేళ అంతర్జాతీయ నిబంధనలను చైనా పాటిస్తే ఈ డ్యామ్ వల్ల భారత్‌కు కూడా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అయితే చైనాను ఎవరూ నమ్మలేరని అన్నారు.

## రిటైర్మెంట్ తర్వాత 'రాజకీయాలకు దూరంగా'



ఇంటర్నెట్ డెస్క్: కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై ఓ క్లారిటీ ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాయించాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు. సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. "హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశు సంపద కోసం పనిచేస్తుంది" అని కేంద్ర మంత్రి వివరించారు.

## ఐఎస్ఎస్‌లో ఫుల్ బిజీగా శుభాన్షు శుక్లా!



ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా పరిశోధనల్లో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. అంతరిక్షంలో జరుగుతున్న శాస్త్రీయ ప్రయోగాలపై ఉత్సాహంతో ఉన్నారు. భారతదేశం చేపడుతున్న ప్రయోగాలపై ఆయన ప్రత్యేక ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. శుభాన్షు శుక్లా ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఆక్సియం స్పేస్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ లూసీ లోవ్ బుధవారం ఆక్సియం-4 మిషన్‌లోని సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా తాను చేస్తున్న శాస్త్రీయ ప్రయోగాల గురించి సమాచారం అందించారు. తాను చాలా బిజీగా ఉన్నానని చెప్పారు. తాము ఇక్కడికి వచ్చినప్పటి నుంచి చాలా బిజీగా ఉన్నామని.. అంతరిక్ష కేంద్రంలో చాలా ప్రయోగాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో తాను చాలా ఉత్సాహంగా ఉన్నానని చెప్పుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థల ఇస్రో సహకారంతో పనిచేస్తోందని.. ఈ విషయంలో తాను చాలా గర్వపడుతున్నానన్నారు. ఇదిలా ఉండగా.. భారత్ త్వరలో గగన్‌యాన్ మిషన్ చేపట్టబోతున్న విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు సంబంధించిన కీలక సమాచారాన్ని ఐఎస్ఎస్ నుంచి శుభాన్షు శుక్లా సేకరిస్తున్నారు. ఇస్రో చైర్మన్ వీ నారాయణ్‌తో ఐఎస్ఎస్ నుంచి మాట్లాడారు. యాక్సియమ్-4 భాగంగా ఐఎస్ఎస్‌లో ఉన్న శుక్లా ఇస్రో చైర్మన్‌కు ఫోన్ చేసి తన ఆరోగ్యం, మిషన్ పురోగతి, ప్రయోగాల గురించి వివరించారు. మిషన్ పూర్తయ్యాక సవివరమైన డాక్యుమెంటేషన్ అందించాల్సిన ఆవశ్యకతను నారాయణ్ నొక్కి చెప్పారు. ఈ మిషన్ నుంచి లభించే పరిశోధనలు, ఫలితాలు భవిష్యత్తులో భారత్ చేపట్టనున్న గగన్‌యాన్ మానవసహిత అంతరిక్ష యాత్రకు కీలకం కానున్నాయని తెలిపారు. తాను ఐఎస్ఎస్‌లో నిర్వహిస్తున్న శాస్త్రీయ అధ్యయనాల లక్ష్యాలు, ఎదురవుతున్న సవాళ్లపై ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాన్షు అప్‌డేట్స్ ఇచ్చారు. ఈ మిషన్‌కు ఇస్రో మద్దతు ఉంటుందని నారాయణ్ ఈ సందర్భంగా తెలిపారు.

# పక్కా ప్రణాళికతోనే జగన్ పర్యటనలు

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడారు. జగన్ పర్యటనలు సినిమా సెట్టింగుల్లా ఉన్నాయని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. "పరామర్శకు వెళ్తే రైతులను కలిసి మాట్లాడాలి కానీ, ఐదారు జిల్లాల నుంచి జనాన్ని తరలించడం ఎందుకు? ముందుగా వేసుకున్న పథకం ప్రకారమే రోడ్లపై మామిడి పండ్లను పోశారు. ఇది క్రిమినల్ మైండ్‌తో చేసే పని" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి చర్యలతో సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. తోతాపురి మామిడి రైతుల సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. ఈసారి 7 లక్షల మెట్రిక్ టన్నుల బంపర్ క్రాప్ రావడం, పల్ప్ పరిశ్రమల వద్ద గతేడాది నిల్వలు ఉండటంతో ధర పడిపోయిందన్నారు. ఈ నేపథ్యంలో, పరిశ్రమలతో మాట్లాడి కిలో మామిడిని రూ.8కి కొనేలా ఒప్పించామని, ప్రభుత్వం తరపున కిలోకు రూ.4 చొప్పున సాయం అందిస్తున్నామని వివరించారు. ప్రకాశం జిల్లా వైసీపీ నేతలు సైతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఆనందం వ్యక్తం చేసారని తెలిపారు. 2014-2019 హయాంలో మామిడి రైతులకు 2.50 రూ సబ్సిడీని అందచేసామని, ఈ ఏడాది కూడా ప్రభుత్వం అంతే ఇస్తారని భావించారని కానీ అనూహ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేజీకి 4 రూపాయలు రైతులకు ప్రభుత్వంచే అందచేయాలని నిర్ణయించడం పట్ల రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. ఇప్పటికే అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొనుగోళ్లు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతులను ఆదుకుంటున్న తర్వాత కూడా జగన్ పర్యటనలు చేయడం వెనుక దురుద్దేశం ఉందని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలన్నదే ఆయన లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు. జగన్ రెడ్డి ఆత్మ-పరమాత్మ అయినటువంటి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పల్ప్ ఫ్యాక్టరీలు ఉన్నాయని, ఆయన 12 చొప్పున మామిడి పంట కొనే దమ్ము ధైర్యం ఉందా, లేక జగన్ రెడ్డి ఆయన చేత కొనిపించగలడా అని ప్రశ్నించారు.



పక్కా ప్లాన్ తో మామిడి ట్రాక్టర్లను తెచ్చారు చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రటరీ ప్రకాశ్ రెడ్డి అనే వ్యక్తికి 25 ఎకరాల మ్యాంగో తోట ఉందని, ఆ పంటను 12 రూపాయల చొప్పున అమ్ముకున్నాడని, ఆయన పథకం ప్రకారమే తింబోజిపాలెం గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డి అనే వ్యక్తికి చెందిన 5 ట్రాక్టర్ బండ్లను ఎప్పుడైతే జగన్మోహన్ రెడ్డి కారు సర్వీస్ రోడ్ వైపు ఉన్న మామిడి తోట ముందుకు వచ్చిందో ప్రకాశ్ రెడ్డికి చెందిన తోటలో నుండి 5 ట్రాక్టర్స్ ను రోడ్ మీద పారబోసి విచక్షణారహితంగా పంటను తొక్కుకుంటూ వెళ్లారని తెలిపారు. ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి మామిడి పంటను రోడ్ పై పోసి, తొక్కుకుంటూ వెళ్తూ కనీస బాధ్యత లేకుండా చూస్తూ రాక్షస ఆనందం పొందటం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు.

### పోలీసుల పట్ల గౌరవం లేకుండా వ్యవహరించారు

జగన్ రెడ్డి పర్యటనకు సంబంధించి ఆంక్షలు విధించిన పోలీసుల పట్ల వైసీపీ నేతలు, కార్యకర్తలు దురుసుగా వ్యవహరించడం చాలా బాధాకరమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ముకుమ్మడిగా వస్తున్న వైసీపీ అభిమానులను అదుపు చేస్తున్న డీఎస్పీ స్థాయి అధికారి చేయిని రపా..... రపా... నరకండి అంటూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలను ఆదేశించడం దేనికి సంకేతం అని అన్నారు. జగన్ పర్యటనలో అవాంఛనీయ ఘటనలు జరుగుతాయన్న ముందుచూపుతోనే డ్రోన్ కెమెరాలను ఉపయోగించామని, అందులో భాగంగానే ట్రాక్టర్ల ఉదంతం బయట పడిందన్నారు. వైసీపీ కార్యకర్త ర్యాలీలో వెళ్తుంటే కిందపడిపోయి తలకు గాయాలయ్యాయని, పోలీసులు లాఠీ ఛార్జ్ చేసారంటూ అవాస్తవాలు ప్రచారం చేయడం సమంజసం కాదని అన్నారు.

## పోలీసుల్లారా.. చంద్రబాబు రేపు మిమ్మల్ని మోసం చేయొచ్చు

-మొదటిపేజీ తరువాయి

రేపు పోలీసులను కూడా చంద్రబాబు మోసం చేయొచ్చు. అప్పుడు కూడా నేనే మీ తరుపున పోరాటం చేయాల్సి వస్తుంది. ఒక్కటి గుర్తుంచుకోండి.. ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదు ప్రతి పోలీసు అధికారికీ ఒకటే చెబుతున్నా. అయ్యా ప్రతి పోలీస్ సోదరుడా.. మీకు కూడా సమస్యలుంటాయి. ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా.. పలికేది ఒక్క జగన్ మాత్రమే. పొగాకు రైతులకు సమస్య అయినా జగనే పలుకుతున్నాడు. మామిడి రైతుల సమస్యల పైనా జగనే పలుకుతున్నాడు. మిర్చి రైతులైనా జగనే పలుకుతున్నాడు. ఉద్యోగుల సమస్యలైనా.. వాళ్లకు మధ్యంతర భృతి (ఐఆర్) ఇవ్వాలన్నా, వేతనాల సవరణ (పీఆర్సీ) డిమాండ్ చేయాలన్నా, వాళ్లకు కరవు భత్యం (డీఏ) ఇప్పించాలన్నా, చివరికి చంద్రబాబునాయుడు హామీలను నిలదీస్తూ, ఆయన్ను గట్టిగా ప్రశ్నించాలన్నా, ఆయన సూపర్ సిక్సు, సూపర్ సెవెన్లు అమలు చేయకుండా మోసం చేసిన వైనాన్ని ఎండగట్టాలన్నా.. జగన్ మాత్రమే ముందుంటాడు. ప్రతి పోలీస్ సోదరుడు దీన్ని గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను. అధికారంలో ఉన్న ఆ ఎస్పీలు, డీఐజీలు, సీఐలు వీళ్ల మాటలు వినకండి. వీళ్ల ప్రలోభాలకు లొంగకండి. రేప్పొద్దున మీ సమస్యలపైనా ఇదే మాదిరిగానే చంద్రబాబు మిమ్మల్ని మోసం చేసి రోడ్డున పడేస్తే.. అప్పుడు జగన్ అనే వ్యక్తి ముందుకు వస్తాడు. లేదంటే ఈ రాష్ట్రంలో సమస్యల గురించి మాట్లాడేవాడు ఎవడూ ఉండడు. అసలు సమస్యలే లేనట్లు వక్రీకరిస్తారు. డ్రామాలాడతారు. తప్పుదోవ పట్టిస్తారు. అలా సమస్యలను గాలికి వదిలేసే పరిస్థితి వస్తుంది. ఇంకా అందరూ నష్టపోయే కార్యక్రమం కూడా జరుగుతుందని ప్రతి పోలీస్ సోదరుడికీ ఈ సందర్భంగా తెలియజేస్తున్నా. రేపు రాబోయేది జగన్ ప్రభుత్వం. గుర్తుంచుకోండి" అని హితబోధ చేశారాయన. కనీస గిట్టుబాటు ధర లేక తీవ్ర కష్ట నష్టాల్లో కూరుకుపోయిన మామిడి రైతులను బుధవారం వైఎస్ జగన్ పరామర్శించారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మార్కెట్‌లో మామిడి రైతులను కలిసి, వారి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా.. కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారాయన.




-మొదటిపేజీ తరువాయి

వైసీపీ రైతుల పొలాల నుంచి తీసుకొచ్చిన మామిడి పండ్లను ఉద్దేశపూర్వకంగా కింద పోయించి అలజడి సృష్టించారు (వాటికి సంబంధించిన విజువల్స్‌ను మంత్రివర్గ సహచరులకు సీఎం చూపించారు). మామిడి రైతుల వద్దకు వెళ్లి.. తలకాయలు రప్పా రప్పా నరుకుతామని హెచ్చరించడం ఏమిటి? అనుమతుల్లేకున్నా రోడ్‌షోలు, మందీమార్బలంతో బలప్రదర్శనలు చేయడం వైసీపీ నేతలకు అలవాటుగా మారింది. వారికి చట్టాలపై గౌరవం లేదు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పొగాకును రూ.275 కోట్లు వెచ్చించి కొనుగోలు చేయించాం. నిత్యావసరాల ధరలను ఏడాదిలో గణనీయంగా తగ్గించాం (ఏ వస్తువు ధర ఎంత మేర తగ్గిందో చదివి వినిపించారు). ఇలాంటి మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు, ఎమ్మెల్యేలు విఫలమయ్యారు. ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. చేసిన మంచి చెప్పుకోలేకపోవడం వల్ల.. వాటిని వైసీపీ వాళ్లు తమకు అనువుగా వాడుకుంటూ దుష్ప్రచారం చేస్తున్నారు' అని సీఎం అన్నారు. ఇండోసోల్‌కు భూములు ఇవ్వొద్దని రైతుల్ని రెచ్చగొట్టింది జగనేనని.. అదే జగన్ పరిశ్రమలు తరలిపోతున్నాయంటూ సొంత మీడియాలో కథనాలు రాయిస్తున్నారని.. ఇలాంటి కుట్రల్ని సమర్థంగా తిప్పికొట్టాలని సీఎం సూచించారు. ప్రభుత్వం సరిచేసుకోవాల్సిన అంశాలు ఉంటే వెంటనే చేద్దామని వ్యాఖ్యానించారు.

### ఏం చేశామో చెప్పలేరా?

కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అయిన సందర్భంగా మంత్రులందరికీ వారి శాఖల్లో ఏడాదిలో చేసిన అభివృద్ధి పనులను మీడియా ద్వారా ప్రజలకు వివరించాలని సీఎం ఆదేశించారు. మంత్రి సత్యకుమార్ తప్ప మిగిలిన వారెవ్వరూ ఆ పని చేయకపోవడంపై చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపరచుకోవాలని పదేపదే చెబుతున్నా.. ఎందుకు చేయడం లేదని నిలదీశారు.

సంక్షేమ వసతి గృహాల్లో ఫుడ్‌పాయిజనింగ్, అతిసార వంటివి చోటుచేసుకుంటున్నాయని.. మంత్రులు, ఎమ్మెల్యేలు దృష్టిసారించాలని సీఎం సూచించారు.

రాజధాని అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల నిర్మాణం డిసెంబరులోపు పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సమావేశాల నాటికి ఎమ్మెల్యేలు అక్కడ నివాసం ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.

### తొలి అడుగుకు స్పందన ఎలా ఉంది?

కేబినెట్ భేటీకి ముందు సీఎం నివాసంలో మంత్రులకు లోకేశ్ అల్పాహారం విందు ఇచ్చారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి స్పందన ఎలా ఉందని మంత్రులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ బిల్లులు ఎక్కువ వస్తున్నాయని, తల్లికి వందనం డబ్బులు పడలేదని.. ఉచిత గ్యాస్ సిలిండర్ డబ్బులు ఇంకా వేయలేదన్న ఫిర్యాదులు వస్తున్నాయని వారు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. మిగిలిన అంశాలపై ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూలత వ్యక్తమవుతోందని తెలిపారు.

### ఈ-మెయిళ్ల కుట్రపై విచారణ: బాబు

ప్రభుత్వ ఇమేజ్‌ను దెబ్బతీసేలా వివిధ సంస్థలకు వైసీపీ వారు ఈ-మెయిళ్లు పెట్టడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడులు అడ్డుకునేలా చేస్తున్న కుట్రలపై విచారణ చేయిస్తామని ప్రకటించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా, పేదలకు తల్లికి వందనం డబ్బులు అందకుండా చేయడమే లక్ష్యంగా ఈ-మెయిళ్ల తంతు నడిపారని వ్యాఖ్యానించారు.

# ప్రజల సేవ కోసమే టెక్నాలజీ

-మొదటిపేజీ తరువాయి

గేట్స్ ఫౌండేషనుతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. ఆయా రంగాల్లో టెక్నాలజీని వినియోగించుకుని ప్రజలకు సేవలను మరింత దగ్గర చేసే అంశంపై గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకుంటోంది. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి చేపడుతున్న కార్యక్రమాల ప్రగతి, పురోగతి వంటి అంశాలపై సీఎం చర్చించారు.



### టెక్నాలజీ కావాలి.. ప్రజలకు ఉపయోగపడాలి..

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రస్తుత యుగంలో టెక్నాలజీ పెద్దఎత్తున అందుబాటులో ఉంది. టెక్నాలజీ ద్వారా చాలా వరకు పనులు త్వరితగతిన పూర్తి చేయగలుగుతున్నాం. అయితే ఆ టెక్నాలజీ ప్రజలకు ఎంతవరకు చేరువ చేయగలిగామనేదే ప్రధానం. రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సేవలందిస్తోంది. ఆగస్టు 15వ తేదీ నాటికి.. దాదాపు 95 నుంచి 97 శాతం ప్రభుత్వ సేవలు ప్రజలకు ఆన్ లైనులోనే అందుబాటులోకి వచ్చేస్తాయి. ఈ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు.. వారికి అర్థమయ్యేలా అవగాహన కల్పించాల్సిన అవసరం కూడా ఉంటుంది. బిల్ గేట్స్ ఫౌండేషన్ వద్ద ప్రపంచ వ్యాప్తంగా ఆయా రంగాల్లో అనుసరించే విధానాలకు సంబంధించిన సమాచారం ఉంటుంది. అలాగే టెక్నాలజీ పరంగా ఆయా అంశాల్లో ఎలా ముందుకెళ్లాలనే విషయంలోనూ వారికి నైపుణ్యం ఉంది. అందుకే వారితో కలిసి పని చేస్తున్నాం. అయితే ఆయా రంగాల్లో మనం అందిపుచ్చుకున్న సాంకేతికతను ప్రజలకు.. మరీ ముఖ్యంగా పేదలకు అందుబాటులోకి తేవాలి. టెక్నాలజీ ద్వారా ప్రజలు లాభం పొందాలి. అప్పుడే సాంకేతికతకు సార్థకత చేకూరుతుంది." అని చంద్రబాబు చెప్పారు.

### విద్య, వైద్యం ప్రజలకు భారం కాకూడదు..

"వైద్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో ప్రభుత్వం టెక్నాలజీని వినియోగించడానికి ప్రత్యేక కారణం ఉంది. ఈ రంగాలు ప్రజలు, పేదలకు అత్యంత అవసరమైనవి. రాన్రాను వైద్యమనేది సామాన్యునికి భారంగా మారుతోంది. ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గాలి. కొన్ని కొన్ని రోగాలకు కోట్లాది రూపాయల మేర డబ్బులు అవసరమవుతున్నాయి. అందుకే ఆరోగ్య రంగాన్ని టెక్నాలజీతో అనుసంధానించే అంశంపై దృష్టి పెట్టాం. ప్రతిఆరు నెలలకోసారి ప్రజలకు రక్త పరీక్షలు చేపట్టాలి. రోగాలు ఏమైనా వచ్చే అవకాశం ఉందా.. అనేది ముందుగానే గుర్తించాలి. ఆ డేటా ఆధారంగా ప్రజలకు ముందుగానే ఆరోగ్య సలహాలు.. సూచనలు అందించేలా చూడాలి. ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేయడం ద్వారా వారికి కావాల్సిన వైద్య సేవలు, సూచనలు అందించాలి. ప్రతి రోజూ వ్యాయామం, యోగా వంటివి చేస్తే.. సగం రోగాలు తగ్గిపోతాయి. అలాగే మన ఆరోగ్య పద్ధతులు మార్చుకుంటే చాలా రోగాలు దరిచేరవు. ఇక పుట్టిన పిల్లల్లో వైకల్యం మొదలుకుని.. పోషకాహార లోపాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాన్ని గుర్తించగలగాలి. దీని కోసం కేర్ అండ్ గ్రో విధానాన్ని అనుసరిస్తున్నాం. ఎవరెవరికి ఏయే ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకుని.. వారిని నిరంతరం మానిటర్ చేసేలా ఉండాలి. ఆఫ్ లైన్, ఆన్ లైన్ మెడికల్ కన్సల్టేషన్ ఉండాలి. తక్కువ ఖర్చుతో వైద్యం అందాలి. ఇదంతా చేయాలంటే డేటా అవసరం.. అది టెక్నాలజీతోనే సాధ్యం. ఆయుష్మాన్ భారత్ డేటా మిషనుతో మన దగ్గరున్న డేటాను అనుసంధానం చేసుకోవాలి. ఇక విద్యా ప్రమాణాలు మెరుగుపడాలన్న నేటితరంలో టెక్నాలజీ వినియోగం చాలా అవసరం. నాణ్యమైన విద్యను.. తక్కువ ఖర్చుతో పేదలకు.. మధ్యతరగతి ప్రజలకు ఎలా అందించాలనే అంశాలను పరిశీలించాలి. ఇది టెక్నాలజీతో సులువు అవుతుంది. విద్యార్థులకు చక్కటి విద్యను అందించగలిగితే.. వారి భవిష్యత్తు అందంగా ఉంటుంది. పంటలు వేయడం మొదలుకుని.. పంట అమ్ముకునేంత వరకు రైతులు ఎలాంటి మెళుకువలు అనుసరించాలనే అంశంపై పక్కా సమాచారం అవసరం. భూసార పరీక్షలకు సంబంధించిన డేటా రైతులకు అందుబాటులో ఉంటే.. దానికి అనుగుణంగా సాగు చేస్తారు. ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకుంటారు. అలాగే డిమాండుకు తగ్గట్టు ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉంది. పండించిన పంటను మంచి ధరకు వచ్చేలా చూడాలి. ఇలా రైతుకు ప్రతి అడుగులోనూ టెక్నాలజీ అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది." అని ముఖ్యమంత్రి సూచించారు.

### ప్రజలకూ కెపాసిటీ బిల్డింగ్ అవసరమే..

"ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగులో రాష్ట్రం దేశంలో నాలుగో స్థానంలో ఉంది. రాబోయే కాలంలో మరింత మెరుగ్గా ఉంటాం. కెపాసిటీ బిల్డింగ్ అనేది ఉద్యోగులకే కాకుండా.. ప్రజలకు అందుబాటులో ఉండేలా చూస్తాం. ఇప్పుడు ప్రతిదీ ఆన్ లైనులోనే ఉంది. ఫైళ్ల క్లియరెన్సు కూడా ఆన్ లైనులోనే చేస్తున్నాం. మెడికల్ ఎక్విప్మెంట్ తయారీ చేసే మెడ్ టెక్ జోన్ ఏపీలోనే ఉంది. ఇలాంటివి వేరే రాష్ట్రాల్లో లేవు. మెడ్ టెక్ జోన్ కు మరింత టెక్నాలజీ హంగులు అద్దడం ద్వారా మరింత ముందుకు తీసుకెళ్లాలి. అమరావతిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తాం. ఈ యూనివర్శిటీ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణులు రావాలి. దీనికి బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం ఆశిస్తున్నాం." అని చంద్రబాబు అన్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులతో ఈ తరహా భేటీ ప్రతి రెండు నెలలకోసారి నిర్వహించుకుందామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, బిల్ గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆనం అసంతృప్తికి కారణం అదేనా

**నెల్లూరు :** ఆనం రామనారాయణరెడ్డి ఎప్పుడూ అసంతృప్తి నేత మాత్రమేనా? జిల్లాలో తన మాట శాసనం అనుకుంటున్నారా? ఇంకా పాత కాలం నాటి రోజులుగా ఆనం రామనారాయణరెడ్డి భావిస్తున్నట్లుంది. సాక్షాత్తూ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ఎదుటే మంత్రి నారాయణపై అసంతృప్తిని వెళ్లగక్కి ఆనం రామనారాయణరెడ్డి తన దైన శైలిని ఆయన మరోసారి చాటుకున్నారు. అందుకే సీనియర్ నేతలను పక్కన పెట్టి కొత్త తరం నేతలను రాజకీయాల్లోకి తీసుకు రావాలన్న టీడీపీ అధినాయకత్వం ఆలోచన కరెక్టే అనిపిస్తుంది. ఈ సీనియర్లు తమదే ఆధిపత్యం కావాలని కోరుకుంటారు. ఫలితంగా పార్టీలో రాజకీయ ఇబ్బందులు తలెత్తక తప్పవు. అందుకే టీడీపీలో క్రమంగా సీనియర్ నేతలను పక్కన పెడుతున్నారు.. నెల్లూరు నగరంలో నిన్న అంతర్జాతీయ ప్రమాణాలతో నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి వీఆర్ హైస్కూల్ ను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. మంత్రి నారాయణ మున్సిపల్ నిధులు వెచ్చించి ఈ పాఠశాలకు మరమ్మతులుచేయించారు. దీంతో వీఆర్ మున్సిపల్ హైస్కూలు అని నామకరణం చేశారు. అందుకు ఆనం రామనారాయణరెడ్డి అభ్యంతరం తెలిపారు. తమ కుటుంబం ఆధ్వర్యంలో దశాబ్దాలుగా ఉన్న వీఆర్ విద్యాసంస్థలను మున్సిపల్ స్కూలు అని ఎలా నామకరణం చేస్తారని లోకేశ్ ఎదుటే ప్రశ్నించారు. నారాయణ తన శాఖ నిధులతో ఖర్చు చేస్తే పేరు మారుస్తారా? అని నిలదీశారు. అంతేకాదు నారాయణ మున్సిపల్ పాఠశాలలను దత్తత తీసుకుని వాటిని బాగు చేస్తే మంచిదని హితవు పలికారు. ఆనం రామనారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలతో లోకేశ్ సయితం విస్తుపోయారు ఆనం రామనారాయణరెడ్డి కాంగ్రెస్ లో ఉన్ననాళ్లు మంత్రిగా ఉండి జిల్లాపై ఆధిపత్యాన్ని చెలాయించారు. అయితే 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన టీడీపీలో చేరారు. కానీ ఆ ఎన్నికల్లో గెలవలేకపోయారు. కానీ తనకు ఎమ్మెల్సీ సీటు కూడా ఇవ్వలేదని నాడు టీడీపీని వదిలేశారు. 2019 ఎన్నికలనాటికి వైసీపీలో చేరారు. వెంకటగిరి నియోజకవర్గం నుంచి టిక్కెట్ పొంది విజయం సాధించారు. అయితే జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆయనకు మంత్రి వర్గంలో చోటు దక్కలేదు. దీంతో అసంతృప్తికి గురయిన ఆనం రామనారాయణరెడ్డి ఎన్నికలకు ముందు నుంచే అధికార వైసీపీ ప్రభుత్వంపై తరచూ విమర్శలు చేస్తూ వార్తల్లోకి ఎక్కారు. అంటే మరోసారి పార్టీ మారాలని నిర్ణయించుకున్నారు. గతంలో టీడీపీని వదిలి వెళ్లినా ఆనం రామనారాయణరెడ్డిని చంద్రబాబు నాయుడు తిరిగి పార్టీలోకి తీసుకున్నారు. ఆనం కుటుంబానికి నెల్లూరులో ఉన్న పేరు ప్రఖ్యాతుల దృష్ట్యా ఆయనను తిరిగి పార్టీలోకి తీసుకుని ఆత్మకూరు నియోజకవర్గం టిక్కెట్ ను 2024 ఎన్నికల్లో కేటాయించారు. ఈ ఎన్నికల్లో గెలిచిన ఆనం రామనారాయణరెడ్డికి మంత్రివర్గంలో చోటు కూడా కల్పించారు. అయితే తనకు ఇష్టంలేని దేవాదాయ శాఖను అప్పగించడం కొంత అసంతృప్తికి గురైన ఆనం అందులోనే ఉంటూ సర్దుకుపోతున్నారు. కానీ నెల్లూరు జిల్లాలో సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కాదని ఆనం రామనారాయణరెడ్డి కి మంత్రిపదవి ఇచ్చినా ఆయన తృప్తిపడనట్లే కనిపిస్తుంది.. నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ హవా నడుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, లోకేశ్ కు నారాయణ సన్నిహితుడు కావడంతో జిల్లా అధికారులు కూడా ఆయనకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇది ఆనం రామనారాయణరెడ్డికి ఇబ్బందికరంగా మారింది. తన సొంత జిల్లాలో నారాయణ పెత్తనమేంటన్న అభిప్రాయం ఆయనలో బలంగా ఉన్నట్లుంది. అందుకే లోకేశ్ వేదికపైనే ఉన్నా ఏ మాత్రం సంకోచం లేకుండా విమర్శలు చేయడంతో నెల్లూరు టీడీపీలో విభేదాలు బయటకు భగ్గుమన్నాయి. ఈ విషయాన్ని పార్టీ

## డిసెంబర్ నాటికి అమరావతి క్వార్టర్స్‌లోకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీలోని ఛాంబర్‌లో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతూ.. నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని నివాస సముదాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. స్విమ్మింగ్ పూల్, ఆస్పత్రి, క్లబ్ హౌస్ ఉండేలా చూడాలని ఆదేశించారు. సోలార్, గ్రౌండ్ వాటర్ రీఛార్జ్, వేస్ట్ వాటర్ వినియోగం ఉండాలని దిశానిర్దేశం చేశారు. చట్టసభ సభ్యుల కోసం మొత్తం 12 టవర్లలో 288 క్వార్టర్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. 35మంది మంత్రులు, 36 మంది న్యాయమూర్తుల క్వార్టర్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటులోకి వస్తాయన్నారు. కృష్ణా నది వెంబడి సీఎం అధికారిక నివాసం, రాజ్‌భవన్ ఉంటాయని తెలిపారు.

### ఆగస్టులో 10 రోజులపాటు వర్షాకాల సమావేశాలు

ఆగస్టులో పది రోజుల పాటు అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. సెప్టెంబర్ 14, 15 తేదీల్లో తిరుపతిలో చట్టసభల జాతీయ మహిళా సాధికార సభ్యుల సదస్సు జరగనున్నట్లు తెలిపారు. ఏపీ ఆతిథ్యం ఇవ్వాలన్న లోక్‌సభ స్పీకర్ సూచనతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ జాతీయ సదస్సుకు అన్ని రాష్ట్రాల నుంచి దాదాపు 50మంది సభ్యులు పాల్గొంటారన్నారు.

# శ్రీకాళహస్తిలో సార్వత్రిక కార్మిక సమ్మె ఘన విజయవంతం

## కదం తొక్కిన కార్మిక దండు

## - నాలుగు లేబర్ కోడ్ల రద్దు డిమాండ్

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి,

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలకు నిరసనగా బుధవారం శ్రీకాళహస్తిలో నిర్వహించిన సార్వత్రిక కార్మిక సమ్మె ఘన విజయవంతమైంది. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్టీయూ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వందలాది మంది కార్మికులు, రైతులు పాల్గొన్నారు.స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహం నుంచి ప్రారంభమైన భారీ ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న కార్మికులు "నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి", "కార్మిక వ్యతిరేక విధానాలను అరికట్టాలి" అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జీ. బాలసుబ్రమణ్యం, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు మురళీ, ఐఎఫ్టీయూ జిల్లా నాయకురాలు జీ. భారతి సంయుక్తంగా మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక వర్గాలను కార్పొరేట్లకు బానిసలుగా మార్చే విధానాలు అమలు చేస్తోందని ధ్వజమెత్తారు. నాలుగు కొత్త లేబర్ కోడ్లు కార్మిక హక్కులను కొల్లగొడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.




పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించకపోతే, కనీస వేతన చట్టాలను అమలు చేయకపోతే, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని కార్మికులు ఓటుతో బుద్ధి చెప్తారంటూ హెచ్చరించారు.కార్మిక సమ్మె కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, వెంకటేష్, వేణు, రేవతి, వాణి, రాపూరు సుబ్రమణ్యం, ఏఐటీయూసీ నాయకులు మల్లికార్జున్, కార్తీక్, జనమాల గురవయ్య, కత్తి రవి, ఐఎఫ్టీయూ నాయకులు జాకీర్, అలాగే ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సంక్రాంతి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# "అవినీతి ఆరోపణలు అవాస్తవం" నిధులు సక్రమంగా వినియోగించాం

## మీడియా సమావేశంలో కోడూరు టిడిపి నేత మాజీ నీటి సంఘం అధ్యక్షులు గంగాధర్

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 9

తనపై ఓ పత్రికలో వచ్చిన నిధుల దుర్వినియోగం అవినీతి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ టిడిపి నేత కోడూరు మాజీ నీటి సంఘం అధ్యక్షులు వీరబోయిన గంగాధర్బుధవారం పాత్రికేయ సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పంచాయితీలో ఆయా గ్రామాలలో జరిగిన పనులు సంబంధిత గ్రామస్తులతో కలిసి వివరాలను వెల్లడించారు. తాను పనులు చేయకుండా రూ 3 లక్షల 50 వేలు దుర్వినియోగం చేసినట్లు ఓ పత్రికలో వచ్చిందని వివరణ తీసుకుని వార్త వ్రాసి ఉంటే తాను బాధపడనని తెలిపారు .ఈ కథనాన్ని ఈ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఫేస్ బుక్ లో పెట్టి తన నిజాయితీని దెబ్బతీయడాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. తాను గతంలో వైకాపా పాలనలో కోటి రూపాయలు నష్టపోయానని, తాను ఈ మూడు లక్షలకు కక్కుర్తి పడేవాడిని కాదన్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు వివరణ ఇస్తూ అన్ని పనులు పారదర్శకంగా జరిగాయని ఎం బుక్కులో రికార్డ్ చేసి నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. మాజీ ఎంపీటీసీ గ్రామ టిడిపి అధ్యక్షులు బైనబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో వైకాపా పాలనలో పేద రైతాంగం చెరువు ద్వారా సాగు చేసుకోలేకపోయారని ప్రస్తుతం కూటమిపాలనలో రైతులు సురక్షితంగా ఉన్నారని తెలిపారు. అసూయతో కొందరు అసత్య ప్రచారం చేయడాన్ని ఆయన నిరసించారు. తిరుపతి పార్లమెంటరీ మత్స్యకార నేత ఆవుల మునిరత్నం మాట్లాడుతూ గతంలో వైకాపాలనలో టిడిపి నేతలు కార్యకర్తలపై పోలీస్ కేసులు రౌడీషీట్లు తెరిచారని ప్రస్తుతం కూటమిపాలనలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నాయకత్వంలో అలాంటి సంఘటనలకు చోటు లేదన్నారు. మీడియా సమావేశంలో పాల్గొన్న గ్రామస్తులు కూడా వీరబోయిన గంగాధర్ కు మద్దతుగా నిలిచి ఆయన నిజాయితీని గుర్తు చేశారు. ఈ సమావేశంలో పోలంరెడ్డి ప్రభాకర్ రెడ్డి సాగునీటి సంఘం అధ్యక్షులు చెరుకూరు పరంధామనాయుడు పామంజి దొరబాబు కో మారి శ్రీనివాసులు కంచి సుధాకర్ భక్తాన్ని రామాంజనేయులు తమ్మిరెడ్డి వెంకటేశ్వర్లు తమ్మిరెడ్డి రవి కావలి సురేష్ కుమార్ స్థానిక ఆయా గ్రామాల టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# విజయవాడ లో రెడ్ క్రాస్ వార్షిక సమావేశం




నెల్లూరు స్వర్ణసాగరం జూలై 9

విజయవాడతుమ్మలపల్లి కళాక్షేత్రం నందు బుధవారం రాష్ట్ర శాఖ ప్రెసిడెంట్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖకు ఉత్తమ జిల్లా శాఖ అవార్డు ను రెడ్ క్రాస్ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ ఛైర్మన్ వాకాటి విజయ కుమార్ రెడ్డి మరియు వైస్ ఛైర్మన్ చమర్తి జనార్ధన్ రాజు అందచేశారు. అనంతరం నెల్లూరు జిల్లా శాఖ లో అనేక కార్యక్రమాలలో సేవలందించిన మాజీ ఛైర్మన్ డా ఏ.వి. సుబ్రమణ్యం కు సేవ అవార్డును, మరియు మునగా వరలక్ష్మి గోల్డ్ మెడల్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు బహుకరించారు.ఈ సంధర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ చేస్తున్న సేవలను కొనియాడారు. అలాగే రెడ్ క్రాస్ స్టేట్ ఛైర్మన్ వై డి. రామారావు, మరియు స్టేట్ జనరల్ సెక్రటరీ ఏ కే ఫరీడా . విశ్రాంత ఐఏఎస్ రాష్ట్రం లో నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ చేస్తున్న సేవలను గురించి గవర్నర్ కు వివరించారు. భారతదేశంలో నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ అత్యధిక సేవలు నిర్వహిస్తున్నదని గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలియజేశారు. అనంతరం అవార్డు గ్రహీతలతో గవర్నర్ గ్రూప్ ఫోటోలు తీసుకొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు డాకారపు రవి ప్రకాష్, నెల్లూరు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు శ్దాసరి రాజేంద్ర ప్రసాద్, కలికి శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు.

# "10 న నిడిముసిలి లో శ్రీ సాయిబాబా గురు పూర్ణిమ మహోత్సవం"

## దువ్వూరు పావని మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో విశిష్ట పూజలు



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 9

మండలంలోని నిడిముసిలిగ్రామంలో గురువా రంవి శ్వావసు నామ సంవత్సరం ఆషాడ మాసం శుద్ధ పౌర్ణమి సందర్భంగా గురుపూర్ణిమ మహోత్సవములు స్థానిక సర్పంచ్ దైవ భక్తులు దువ్వూరు పావనిమధుసూదన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహి చనున్నారుప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ మహోత్సవములు జరపడం ఆనవాయితీగా కొనసాగుతుంది.ఇందులో భాగంగా కాగడ హారతిమధ్యాహ్నం హారతి అన్నసంతర్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు

# తోటపల్లి గూడూరు లో సార్వత్రిక సమ్మె విజయవంతం



## సిఐటియు నేత మారు బోయిన రాజా

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 9

దేశవ్యాప్త సార్వత్రికసమ్మెలో భాగంగా టి పి గూడూరు మండలంలో బుధవారం సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా ఆధ్వర్యంలో మహాలక్ష్మి పురం శరత్ మరియు వెంకన్నపాలెం మాస్ హేచరీలలో పర్యటించి స్వచ్ఛందంగా సమ్మె జరుగుతుందా లేదని పర్యవేక్షించారు యాజమాన్యాలతో మాట్లాడగా వారు సిఐటియు పిలుపులో భాగంగా జరుగుతున్నట్లు సమ్మెకు పూర్తి గా సహకరిస్తున్నామని తెలియజేశారు, అనంతరం మహాలక్ష్మి పురంలో ఆటో కార్మికులు ప్రజలతో కలిసి మానవహారంగా నినాదాలతో సమ్మె జయప్రదం చేయాలని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మండల కమిటీ సభ్యులు మోచర్ల రాధయ్య నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నాశిన పరశురామయ్య ఆరణి గోపి, ట్రెజరర్ శివ వెంకన్నపాలెం ఎక్షలరీ శాఖ కార్యదర్శి చింతా రామసుబ్బయ్య, చింతా శ్రవంత్ కుమార్,జెడ్డా లెనిన్ మహిళా సంఘం నాయకులు కంది పాటి రవణమ్మ అజ్మా

# భరతనాట్యంతో అలరించిన టి.షన్విక



ఐరాల, జులై 9 స్వర్ణ సాగరం :

ఐరాల మండలం, భరతనాట్యంతో అలరించిన షన్విక. ఐరాల మండలం వేదగిరి వారి పల్లి పంచాయతీ జనసేన పార్టీ వైస్ సర్పంచ్ తిరుమల హరినాథ్, నీరజ దంపతుల కుమార్తె టీ. షన్విక, సేలం లో ఆమె కనబరిచిన భరతనాట్యం, నృత్య కారులు చూస్తుండగా నటరాజు స్వామికి ఘనమైన నృత్యం వేసి అలరించింది. గురువు ఉమా వద్ద శిక్షణ పొందిన టీ. షన్విక అందరి దగ్గర అభినందనలు పొందినది.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# మన్నెగుంట ఫౌండేషన్ స్కూల్ నందు R.B.S.K వైద్యపరీక్షలు



వెంకటగిరి, జూలై:9,స్వర్ణసాగరం

వెంకటగిరి మండలం లోని మన్నేగుంట ఫౌండేషన్ పాఠశాలలో ఈ దినం విద్యార్థులకు చెలికంపాడు సచివాలయం కు చెందిన MLHP B. పూర్ణిమ మరియు ఆశావర్కర్ B. నాగమణి వైద్యపరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు రక్తంలోని హిమోగ్లోబిన్ శాతం, బరువు, ఎత్తు చూడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలని, మంచి పౌష్టికాహారం తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో H.M అప్పిని. వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# "పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు గ్రాసాల వారోత్సవాలు"



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 9

ప్రతి సంవత్సరము జూలై 7 నుండి 15వ తారీకు లోపల జరిగే పశుగ్రాసాల వారోత్సవాల లో భాగంగా ప్రాంతీయ పశు వైద్యశాల ఇందుకూరుపేట పరిధిలోని కొత్తూరు గ్రామంలో బుధవారంఏడి డాక్టర్ బి మురళీకృష్ణ ఆధ్వర్యంలో పశుగ్రాస వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా రైతులకు పశుగ్రాసాల పెంపకము మరియు పచ్చి మేత వినియోగము మేలు జాతి పశుగ్రాసాల ఉత్పత్తి మొదలగు వాటి గురించి కొత్తూరు గ్రామ రైతులకు అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట ప్రాంతీయ పశు వైద్యశాల సిబ్బంది ఎల్ ఎస్ ఏ ఏ హెచ్ ఏ లు రమేష్,మౌనిక డీఈవో శ్రీను ట్రైనీ అల్తాఫ్ ..మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు

# కూటమి పాలనలో పంచాయితీలకు మహర్దశ



ముత్తుకూరు స్వర్ణ సాగరం జూలై 9

సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం గ్రామపంచాయతీ పరిధిలోని లింగాయపాలెం నందు పారిశుధ్యం పనులను నిర్వహించడం జరిగింది.పంచాయతీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలు అనేక అభివృద్ధి పనులు చేపట్టడంలో కూటమి ప్రభుత్వం ఎపుడు కూడా ముందుంటుందని తెలియజేస్తున్నాం.ఈరోజు లింగాయపాలెం లోని పంచాయతీ కాలువల్లో దోమల నివారణార్థం ప్రజలు అంటు రోగాల బారిన పడకుండా వారిని కాపాడడం కోసం బ్లీచింగ్ చల్లి దోమలను నివారించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఇదేవిధంగా కూటమి నాయకులందరూ సర్వేపల్లి నియోజకవర్గంలోని 117 పంచాయతీల్లో కూడా ప్లాస్టిక్ వ్యర్ధాలు చెత్త కాలువలు వేయకుండా ఎప్పటికప్పుడు కాలువలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని చేపడతారని మనస్ఫూర్తిగా . విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో సందూరి, శ్రీహరి ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బోలా అశోక్, దగోలు సుమన్, చిన్న ,కావాలి మస్తాన్, పల్లాల శీను,తెలుగుదేశం పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రావు, పల్లాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం



## బడి పిలుస్తోంది







### బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి-చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం జులై 09

బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించడం చాలా ముఖ్యమని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయా ఆదేశాల మేరకు బంగారు బాల్యం కార్యక్రమలో భాగంగా బుధవారం బంగారు బాల్యం కమిటి,సమగ్ర శిక్ష, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో ని ముక్కు కాశిరెడ్డి నగర్ నందు బడి ఈడు పిల్లాలందరు బడిలో ఉండాలని "బడి పిలుస్తోంది" అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బంగారు బాల్యం కార్యక్రమం బాలల భవిష్యత్తుకు పునాది వేస్తుందని చదువుకోవడం పిల్లల హక్కు అని చదువుకోవడం పిల్లల భవిష్యత్తుకు చాలా ముఖ్యంమని అన్నారు. పాఠశాల విద్య పిల్లలకు జ్ఞానం, నైపుణ్యాలు మరియు విలువలను నేర్పిస్తుందని అన్నారు. వారిని మంచి పౌరులుగా మరియు సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా మారుస్తుందని తెలిపారు.పాఠశాలలు పిల్లల శారీరక, మానసిక, మరియు సామాజిక అభివృద్ధికి తోడ్పడతాయని పాఠశాలల్లో పిల్లలు ఇతర పిల్లలతో కలిసి నేర్చుకోవడం,ఆటలు ఆడటం మరియు సామాజిక సంబంధాలను ఏర్పరచుకోవడం వంటివి చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమం లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ,వార్డు ఎడ్యుకేషనల్ సెక్రటరీ మనోహర్, బంగారు బాల్యం కమిటీ సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,పాఠశాల ఉపాధ్యాయులు ఓ.శ్రీనివాస్, ఖాసీం సాహెబ్, ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులు కు ఆరోగ్య గుర్తింపు కార్డు లు పంపిణీ.



నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 10

సింహపురి వైద్య సేవా సమితి ట్రస్ట్ (జయభారత్ హాస్పిటల్ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన హాస్పిటల్ కు సంబందించిన ఆరోగ్య గుర్తింపు కార్డులను నెల్లూరు రూరల్ నియోజకవర్గం,దొంతాళి పంచాయతీ నాంచారమ్మా గిరిజన కాలనిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. గిరిధర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ సంస్థ గిరిజనులు కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాదని దీనిలో భాగంగానే ఈ రోజు ఇక్కడ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్డు ద్వారా మీరు జయభారత్ హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం చేస్తారని దీనిని మీరు ఉపయోగించుకోవాలని తెలిపారు. జయభారత్ హాస్పిటల్ యాజమాన్యం మొదట గా నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి ఆరోగ్య కార్డు లు ఇవ్వడం ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని ఆ సంస్థ కు మా ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారు.జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వర్ల పరిమళ మాట్లాడుతూ సింహపురి వైద్య సేవా సమితి ఈ గ్రామములో గిరిజన పిల్లలకు బాలసంస్కార కేంద్రం నిర్వహిస్తున్నదని పిల్లలు చాలా చక్కగా భగవద్గీత శ్లోకాలు చెపుతున్నారని కొనియాడారు. జిల్లాలో గిరిజన పిల్లల కోసం అనేక రెసిడెన్షల్ స్కూల్ ను నిర్వహిస్తున్నామని 3వతరగతి నుంచి ఉచితంగా ఇంగ్లీష్ మీడియం చదివిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురుప్రసాద్ మాట్లాడుతూ మా సంస్థ జిల్లాలో ని గిరిజనలు కు విద్య, వైద్య రంగాలలో చేయూతనిస్తున్నామని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో అన్ని గిరిజన కుటుంబలకు ఆరోగ్య గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు ఈ రోజు 100 కుటుంబాలకు కార్డులు పంపిణీ చేసామని తెలిపారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, డి టి డబ్ల్యూ పరిమళకు ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు మండ్ల ఈశ్వరయ్య, గిరిజన నాయకులు పొట్లూరి శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ వెంకయ్య నాయుడు, డిప్యూటీ మేనేజర్ మనోహర్, ప్రాజెక్ట్ ఇంచార్జి మోపురు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే

స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ



మండలంలోని పుత్తేరి గ్రామపంచాయతీలో లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు బుధవారం ప్రారంభించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అనంతరం రూ.13 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ డ్రైనేజీ కి ఎమ్మెల్యే ఆదిమూలం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ప్రజాసేవ చేయాలన్న తపన తోనే రాజకీయాల్లోకి వచ్చాన్నారు.సర్పంచ్ స్థాయి నుండి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నుకొని ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు, ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు.అందరి సహకారం తో నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ పార్థసారథి.. సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు అధికారులు ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ చట్టాలు రద్దు చేయాలి కార్మిక హక్కులు కాపాడాలి

### దేశవ్యాప్త సమ్మెలో సిఐటియు

మధ్యాహ్నం భోజన కార్మికుల యూనియన్ మండల అధ్యక్షురాలు తమ్మిరెడ్డి రేవతి ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా బుధవారం రోజు సి.ఐ.టి.యు ఏ.ఐ.టి.యు.సి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో లేబర్ కోడ్ లు రద్దు చేయాలి – కార్మిక హక్కులు కాపాడాల అంటూగతంలో ఉన్న 29 కార్మిక చట్టాలు యధా విధంగా కొనసాగాలని నినాదాలతో ప్రదర్శగా బయలుదేరి ఏబీ ఎం కాంపౌండ్ నుండి మద్రాస్ బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది అంగన్వాడి,ఆశా, మున్సిపల్, ఆటో వ్యవసాయ కార్మిక సంఘం కౌలు రైతు సంఘం భవన నిర్మాణ సంఘం,ముఠా,హమాలి, కౌలు రైతు సంఘం, వీ.ఆర్.ఏ, కెవిపిఎస్, మరియు సి.ఐ.టి.యు, ఏ.ఐ.టీ.యు.సీ నాయకులు అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో "నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలి – కార్మిక హక్కులు కాపాడాలి" "కార్మిక సంఘాల ఐక్యత వర్ధిల్లాలి" అంటూ నినాదాలతో నెల్లూరు పుర వీదులు మారుమోగయి. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల మీద రేవతి మాట్లాడుతూ.... రాజకీయ వేధింపులతో భోజన వర్కర్లు తొలగింపు ఆపాలని, భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులు కనీస వేతనం ప్రతినెల ఐదవ తేదీలోపు వేతనాలు, బిల్లులు ఇవ్వాలని, ధరలకు అనుగుణంగా మేనూ చార్జీలు పెంచాలని, కనీసం 20 రూపాయలు మెనూ ఛార్జి ఇవ్వాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని పథకం అమలుకు కనీస మౌలిక ( వంట షెడ్ లు మంచినీరు, బ్లౌజులు, మాస్కులు, యాప్రాన్) సదుపాయాలు కల్పించాలని, గుర్తింపు కార్డులు, ఉద్యోగ భద్రత కల్పించాలని, వంట చేసే టప్పుడు అగ్నిప్రమాదానికి గురైన వారికి నష్టపరిహారం 20 లక్షలు రూపాయలు చెల్లించాలని, మట్టి ఖర్చులు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని, రెండు నెలలకొక సారి వర్కర్లతో ఎంఈఓ గారు సమావేశాలు జరపాలని, టి ఏ బిల్లులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి గూడూరు మండల భోజన కార్మికుల యూనియన్ ట్రెజరర్ సుభాషిని, మమత, రమణమ్మ, శారదమ్మ, మంజుల, జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.




## ఉర్దూ పాఠశాలను సందర్శించిన మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి స్వర్ణ సాగరం జులై 09

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.కనిగిరి పట్టణంలోని దేవాంగ నగర్ లో ఉన్న ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి పాఠశాల పరిసరాలను పరిశీలించారు.గురువారం నిర్వహించనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న బోర్ వెల్ ను పరిశీలించి బోర్ మరమ్మతు పనులను పూర్తి చేయాలని అధికారులకు తెలియపరచారు.అలాగే కొత్త నీటి కుళాయి ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.బంగారు బాల్యం కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ,ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించే సదుపాయాలపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థులు అధిక శాతం పెరిగేలా ప్రత్యేక కృషి చేయాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు.చైర్మన్ తో పాటు బంగారు బాల్యం కమిటి సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, పురపాలక సంఘం సిబ్బంది రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాస రచన పోటీలు

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 09



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గల విద్యార్థిని విద్యార్థులకు బుధవారం పురపాలక సంఘ విధి విధానాలు,రెవెన్యూ,పారిశుద్ధ్యం మరియు ఇంజనీరింగ్ వివిధ అంశములపై వకృత్వ మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమ ములో పురపాలక సంఘ కమిషనర్ కే.శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ గుంటుపల్లి శ్రీను, శానిటరీ ఇన్స్పెక్టర్ యం.అశోక్, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# కార్మికుల హక్కుల రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమిస్తాం

**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె విజయవంతం**

**-కార్మికుల 4 లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మిక చట్టాలు అమలు చేయాలి**

**-ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ డిమాండ్**

కనిగిరి స్వర్ణ సాగరం జులై 9

కార్మికుల హక్కుల, రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించి పాలకులకు తమదైన శైలిలో గుణపాఠం చెబుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక, కర్షక , ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయకుండా తక్షణమే నిలుపుదల చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి మోధీ కార్మికుల నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తే కార్మికుల హక్కులు, రక్షణ కనుమరుగైతాయని కార్మికులను కట్టు బానిసలుగా చేసి కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరారు. బుధవారం కనిగిరిలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మున్సిపాలిటీ, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి, ఆసుపత్రి, మధ్యాహ్న భోజన నిర్వహకులతో పాటు ఇతర ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు హానీఫ్ నగర్ నుంచి భారీ ర్యాలీగా ఒంగోలు బస్టాండ్, ఎమ్మెస్సార్ రోడ్, వైఎస్ఆర్ రోడ్డు మీదుగా పామూరు బస్టాండ్ నుంచి ఆర్డిఓ కార్యాలయ ఆవరణలో బహిరంగ సభ జరిగింది. ఈ సభకు ఏఐటిసి నాయకులు షేక్ ఖాసిం పీరా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు దంతలూరి దీపిక అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.ఈ సందర్భంగా కామ్రేడ్ సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ లోగడ పారిశ్రామిక సంస్థల్లో (కంపెనీల్లో ) వందమంది కార్మికులు పని చేస్తే కార్మిక చట్టాలు వర్తించేవని.ప్రస్తుతం మోడీ ప్రభుత్వంలో 300 మంది కార్మికులు ఉంటేనే కార్మిక చట్టాలు వర్తించేలా చట్టాన్ని చేయటంతో 70 శాతం మంది కార్మికులకు కార్మిక చట్టాలు వర్తించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కనీస వేతన చట్టం అమలు చేయడం లేదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సిపి రాష్ట్ర సమితి సభ్యులు వై రవీందబాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంకులను, రక్షణ రంగం ఎల్ఐసి, బొగ్గు పరిశ్రమలు, విమానాలు, నౌకాశ్రయాలు ప్రైవేటు కంపెనీలకు దారా దత్తం చేస్తున్నారని అన్నారు. కార్మికుల నాలుగు కార్మిక కోడ్ల రద్దుతోపాటు, రూ. 26,000 కనీస వేతనం, 8 గంటల పనిదినం, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆషా, అంగన్వాడి తదితర స్కీం వర్కర్స్ రెగ్యులరైజేషన్, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహించాలని కార్మికులు చేసే న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సత్వరమే అంగీకరించాలని అన్నారు.సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు మాట్లాడుతూ మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కార్పొరేట్ రంగానికి మేలు కలిగించేలా ఉన్నాయని ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన డబ్బులను ఆదానీ, అంబానీ కంపెనీలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డి.హెచ్.పి ఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం గద్దె ఎక్కిన పిదప దళితుల మీద మైనార్టీల మీద మహిళల మీద దాడులు ఎక్కువైనాయన్నారు.అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు శ్రీదేవి మాట్లాడుతూ స్కీం వర్కర్ల చేత వెట్టి చాకిరీ చేయిస్తున్నారని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వెంటనే వారిని ఆదుకోవాలని ఆమె కోరారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పవన్ మాట్లాడుతూ కోవిడ్ కాలంలో కోవిడ్ సిబ్బందిని ఏర్పాటు చేసి వెట్టిచాకిరి చేయించుకున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పేర్మినెంట్ చేయకుండా కేవలం 8000 జీతానికి ఈరోజు కూడా కొనసాగించడం చాలా దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకుల పుట్ట సుబ్బారావు, షేక్ ఖాదర్బాషా, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎస్కే తాహిద్ స్కూల్ ఆయా వర్కర్స్ యూనియన్ నాయకులు దాసరి సునీత ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ నాసర్ , కిరణ్ ,కోటయ్య ,చింతకుంట్ల రవి, డ్రింకింగ్ వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ నాయకులు పిచ్చిరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అంకమ్మ కోటయ్య,జడ బాలకోటయ్య ఎనుబరి ప్రభాకర్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీదేవి ,దీపిక ,శైలజ తదితరులు ప్రదర్శనలో సభలో పాల్గొని సమ్మె కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.







స్వర్ణసాగరం



# కదలిన కార్మిక సంఘాలు







**కనిగిరి స్వర్ణ సాగరం జులై 09**

హనుమంతుడుపాడు మండల కేంద్రంలో బుధవారం రోజు దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి సార్వత్రిక సమ్మెలో భాగంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆశా వర్కర్స్ యూనియన్ వీఆర్ఏ ఉపాధి కూలీల సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తదితర ప్రజాసంఘాలు మండలంలో ర్యాలీ నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయం దగ్గర సభా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ పద్మజ ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఉస్తేల లక్ష్మీదేవి వివో ఎస్ యూనియన్ నాయకురాలు మెటల్దా వీఆర్ఏ సంఘం నాయకులు చింతకుంట్ల ఏసు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 గంటల పని దినం రద్దు చేయాలని నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ప్రజా వ్యతిరేక విధానాలు ప్రైవేటీకరణ ప్రపంచ బ్యాంకు సంస్కరణ వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా వక్తలు డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ఇతర సౌకర్యాలను కల్పించాలని పెన్షన్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు మెరుగైనటువంటి సెల్ ఫోన్లు పంపిణీ చేయాలని రీఛార్జి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రికార్డ్స్ అవసరమైనటువంటి పుస్తకాలు పంపిణీ చేయాలని ప్రభుత్వ వ్యాపులు అదనపు చాకిరి తగ్గించాలని వేరు విజ్ఞప్తి చేశారు స్కీం వర్కర్ల విషయంలో రాజకీయ జోక్యం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి వర్కర్స్ యూనియన్ నాయకులు లలితమ్మ స్వప్న జ్యోతి వివో ఏ సంఘం నాయకులు కుమారి బ్యూలా వీఆర్ఏ సంఘం నాయకులు మౌలాలి బాలకృష్ణ ఆశ సంఘం నాయకులు ఎలిజిబెత్ రాణి కమలమ రజిని లక్ష్మీదేవి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ధారా నాగార్జున గోన నాగయ్య కెవిపిఎస్ నాయకులు కత్తి ఏబు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శాకాంబరి అలంకరణలతో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు









**అమ్మవారి అలంకరణకు ఆంధ్ర తమిళనాడు కర్ణాటక వాసులు కూరగాయలు 20 టన్నులు వితరణ**

**కాణిపాకం, జులై 9 స్వర్ణ సాగరం :**

నేడు భక్తులకు ఆషాడ పౌర్ణమి సందర్భంగా శాకాంబరి అలంకరణలతో దర్శనమివ్వనున్న అమ్మవారు . కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ప్రధాన దేవాలయము మరియు శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు నేడు ఆషాడ పౌర్ణమి సందర్భంగా శాకాంభరి అలంకరణలతో సిద్ధమవుతున్న ఆలయాలు శాకంభరి అలంకారులలో దర్శనం ఇవ్వనున్న అమ్మవారు, అమ్మవారి అలంకరణలకు కూరగాయలు పలమనేరు, కర్ణాటక రాష్ట్రం వడ్డిపల్లి, కోలారు, ముల్బాగల్, బెంగళూరు, తమిళనాడు రాష్ట్రం హెూసూరు, ప్రాంతంలోని మార్కెట్ యాజమాన్యం వారు ఉచితంగా 20 టన్నుల కూరగాయలను అలంకరణలకు అందజేశారు.

# నేడు అంగరంగ వైభవంగా గురుపౌర్ణమి కి ప్రత్యేక ఏర్పాట్లు


### సాయినాథునికి విశేష పూజలు ...మందిర నిర్మాణ కర్తలు

### కట్టా సాయి సుజనా రెడ్డి, ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు

### ఉభయకర్తలుగా సాయి వెంకటేష్ రెడ్డి, జీవన దంపతులు












**స్వర్ణ సాగరం ఓజిలి, జూలై 09:**

మానమాల గ్రామంలో సాయిబాబా మందిరంలో గురువారం గురు పౌర్ణమి కి మందిర నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఉదయం ఐదు గంటలకు కాగడా హారతి తో సాయినాధుని కి ప్రత్యేక పూజలు ప్రారంభము చేస్తారు. ఉదయం 8 గంటలకు నార్నిపాటి హరికృష్ణ శర్మచేత సాయి వ్రత రుద్రాభిషేకం కార్యక్రమం మొదలు పెడతారు. సాయిబాబా మందిరం నిర్మాణకర్తలైన కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజనా రెడ్డి గోత్రనామాలపై ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అలాగే గ్రామ సర్పంచ్ ఉచ్చూరు జీవనారెడ్డి, సాయి వెంకటేష్ రెడ్డి గోత్రనామాలపై అర్చనలు నిర్వహించి పూజలు ప్రారంభం చేస్తారు. అనంతరం బాబాకి హారతులు అభిషేకాలు పాలాభిషేకం వంటి కార్యక్రమాలను భక్తులను కోలాహలంగా నిర్వహించనున్నారు. మందిరంలో సాయినాధునికి హెూమం నిర్వహించి ఆలయ పండితులు భక్తుల చేత ప్రత్యేక పూజలు చేయించనున్నారు. ఉదయం బాబాను ప్రత్యేకంగా పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు సాయినాధునికి మధ్యాహ్న హారతి నిర్వహించనున్నారు. అనంతరం వెయ్యి మంది గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్మాణ కర్తలు హరనాథ్ రెడ్డి తెలియజేశారు. సాయంత్రం 6 గంటలకు దూపు హారతి నిర్వహించి సాయినాధునికి పూజలు చేయనున్నారు. రాత్రి 8 గంటలకు తెనాలి బ్యాండ్ వైద్యాలతో సాయినాధుని గ్రామోత్సవం కన్నుల పండుగగా నిర్వహిస్తారు. గురు పౌర్ణమి వేడుకలకు గ్రామస్తులంతా హాజరై విజయవంతం చేసి సాయినాధుని కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆలయ నిర్మాణ కర్తలు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు తెలియజేశారు.

# బాధితులకు బాసటగా... చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ



### 8 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను

### రూ: 13 లక్షల 27,560 పంపిణీ

### ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు

**చిత్తూరు (శ్రీ రంగరాజపురం): స్వర్ణ సాగరం (జూలై 9)**

చిత్తూరు పార్లమెంటు పరిధిలోని పలు బాధిత 8 మంది కుటుంబాలకు బాసటగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు నిలిచారు. ప్రమాద బారిన పడిన కుటుంబాలకు, ఆపదలో ఉన్న ఆప్తులకు ఆపన్న హస్తాన్ని అందించడానికి సహకరించిన ఎంపి గారికి బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపింది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎనిమిది మంది బాదితులకు సుమారు 13,27,560 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. చిత్తూరులోని ఎంపీ కార్యాలయంలో బాధితులకు సీఎం రిలీజ్ ఫండ్ చెక్కులను అందజేసారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని, పేద ప్రజల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉన్న చిత్తశుద్ధిని వివరించారు.చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పొందిన వారిలో పెనుమూరు మండలం, పెలితళ్ల గ్రామానికి చెందిన యన్.నాధముని( 42,746),జీడీ నెల్లూరు మండలం, వింజం గ్రామానికి చెందిన కె.మోహన్ రెడ్డి (44,195),ఐరాల మండలం, పొలకల గ్రామానికి చెందిన బేబీ ప్రత్యూష (35,917), పుంగనూరు,తేరువీధికి చెందిన బి.విజయకుమార్ (2,00,000), ఐరాల మండలం, ఐరాల గ్రామానికి చెందిన రాజారెడ్డి (1,15000),వెదురు కుప్పం మండలం పెరుమళ్ళపల్లి గ్రామానికి చెందిన రవిబాబు (2,09,945), చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 190 రామా పురానికి చెందిన దేవేంద్ర బాబు ( 51,385), తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంట గ్రామానికి చెందిన జి. గిరిబాబు (6,28,372) ఉన్నారు. కష్టాలలో ఉన్న వారందరికీ అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. ప్రజల కష్టాలు తెలిసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు లాంటి వారు చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా ఉండటం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

# జై కాపు సేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారప్రతినిధి గా తిరుమల హరినాథ్



**ఐరాల, జులై 9 స్వర్ణ సాగరం:**

ఐరాల మండలం,జై కాపు సేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారప్రతినిధి గా తిరుమల హరినాథ్ నియామకం. ఐరాల మండలం వేదగిరి వారి పల్లి పంచాయతీ తిరుమల హరినాథ్ ని జై కాపు సేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారప్రతినిధి గా బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జై కాపు సేన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బెల్లంకొండ వెంకన్న బాబు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబంలో పుట్టి మొదటిసారి వార్డు మెంబర్గా విజయం సాధించి జనసేన పార్టీ ఉపసర్పంచిగా గెలుపొంది గత కొన్ని సంవత్సరాలుగా మెగాస్టార్ చిరంజీవి , పవన్ కళ్యాణ్, పుట్టినరోజున అన్నదాన కార్యక్రమం చేపట్టారు, వంగవీటి రంగా రాధా మిత్రమండలి పూతలపట్టు నియోజకవర్గం ఉపాధ్యక్షుడిగా, చిత్తూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడిగా, జాతీయ కాపు సంఘం అధ్యక్షుడిగా మరియు ఇప్పుడు జై కాపు సేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారప్రతినిధి గా ఎన్నికైనటువంటి తిరుమల హరినాథ్ రాయల్ కి జిల్లాలోని, నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

# దొంటాలి నాంచారమ్మ గిరిజన కాలనీలో జయభారత్ వైద్య సేవలు



**నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 9**

మండలం లోని దొంతాలి నాంచార మ్మ గిరిజన సంఘములో సింహపురి వైద్య సేవా సమితి సహకారముతో జయభారత్ హాస్పిటల్ వారి ఉచిత వైద్యం కార్డులు అందించే కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ జయభారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురుప్రసాద్ , జిల్లా అభివృద్ధి సమన్వయ కోఆర్డినేటర్ పొట్లూరి శ్రీనివాసులు , బీజేపీ నాయకులు ఈశ్వరయ్య , బాలసంస్కార కేంద్రం టీచర్ జ్యోతి, మోపూరు వెంకటేశ్వర్లు, స్థానిక గిరిజనులు పాల్గొన్నారు

# ఆంధ్రజ్యోతి డిప్యూటీ చీఫ్ ఫొటో గ్రాఫర్ శివకుమార్ పై దాడి హేయం

### - దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

### - ఏపీయూ డబ్ల్యూజే

**నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 9**

చిత్తూరు జిల్లా ఆంధ్ర జ్యోతి డిప్యూటీ చీఫ్ ఫోటో గ్రాఫర్ శివకుమార్ పై దాడి హేయమని, దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కార్యదర్శి డి. సోమసుందర్, ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(%ూాఖఔజీ%) రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కే. జయరాజు, సీనియర్ నాయకులు చందు జనార్ధన్, ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, సామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు, ప్రధాన కార్యదర్శి రమణా రెడ్డి తీవ్రంగా ఖండించారు. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం కు మాజీ సీఎం జగన్ రావడం జరిగిందని, ఆయన పర్యటన కవరేజ్ నిమిత్తం వెళ్లిన ఫోటో గ్రాఫర్ పై ఓ నేత కనుసైగతో ఆ పార్టీ కార్యకర్తలు ఫోటో గ్రాఫర్ పై దాడి చేశారన్నారు. గతంలో కూడా జర్నలిస్టులపై, ఫోటో గ్రాఫర్ల పైన దాడి చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. మళ్ళీ ఇప్పుడు ఫోటో గ్రాఫర్ పై దాడి చేయడం బాధాకరం అన్నారు. పోలీసులు వెంటనే స్పందించి ఫోటో గ్రాఫర్ శివకుమార్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. అలాగే వైసీపీ నేతలు , కార్యకర్తలు అదుపులో ఉండేందుకు తగిన సూచనలు చేయాలని జగన్ కు సూచించారు. రాజకీయనాయకులు జర్నలిస్టులను ఇబ్బంది పెట్టాలి అన్న ధోరణిని విడనాడాలని సూచించారు.

# మెగా పేరెంట్స టీచర్స్ మీటింగ్ కు ఆహ్వానించిన ఎంఈఓ

**వి.కోట స్వర్ణ సాగరం జూలై 09**




చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో 10వ తేదీన రాష్ట్రంలోని అన్ని పాఠశాలలతో సహా వీకోట మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో, "మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్-2025 " ను అధికారికంగా నిర్వహించడం జరుగుతున్నది. ఉదయం నుండి ప్రభుత్వము ,డిపార్ట్మెంటు నిర్ణయించిన కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుంది. ఇది పూర్తిగా ఆయా పాఠశాలల పరిధిలో జరిగే కార్యక్రమము. గనుక గౌరవప్రజా ప్రతినిధులు, అధికారులు, అన్నిటికన్నా ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని పాఠశాలలో విద్యా కార్యక్రమాల పట్ల, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల పట్ల, విద్యార్థుల భవిష్యత్తు పట్ల చర్చ జరిగే దానికి తల్లిదండ్రులను విద్యార్థుల విద్యాభివృద్ధి గురించి ప్రాధాన్యత గురించి వారు గుర్తించే విధంగా మోటివేషన్ చేసే కార్యక్రమము. గనుక రేపు జరిగే కార్యక్రమం కు అందరికీ సాదరంగా ఆహ్వానము పంపించారు మండల విద్యాశాఖ అధికారి, వీకోట.

## ప్రజా రంజక పాలన చంద్రబాబుకే సాధ్యం



వరదయ్యపాలెం, స్వర్ణ సాగరం జూలై 9

వరదయ్యపాలెం మండలం ఇందిరానగర్ గ్రామంలో ఓ ప్రయివేట్ కల్యాణ మండపం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.టీడీపీ మండల అధ్యక్షులుపి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై,కూటమి పాలనలో అమలవుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధిపై ప్రజల్లో సంతృప్తి కనబడుతుందని వ్యాఖ్యానించారు .సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఏడాది సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేస్తూ రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలతో మాట్లాడారు.అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు.అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లే సత్తా ఒక్క చంద్రబాబుకే సాధ్యమని ఆయన అన్నారు.ఒకేసారి 4 వేల పెన్షన్ పెంచడం,ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, ఒకేసారి 67 లక్షల మందికి 13 వేలు తల్లికి వందనం ఇవ్వడం జరిగిందన్నారు...ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు అవుతుందని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వడం జరిగిందన్నారు...సత్యవేడు నియోజవర్గలో విద్య, వైద్యం, ఉపాధి, నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని , వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నియోజవర్గం అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు... ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బి ఎల్ ఓ బూత్ లెవల్ అధికారుల శిక్షణా తరగతులు ప్రారంభం




పూతలపట్టు స్వర్ణ సాగరం జూలై 9

పూతలపట్టు మండల పరిధిలోని బిఎల్ఓ లకు శిక్షణా తరగతులు, కేంద్ర ఎన్నికల అధికారుల సూచన మేరకు ఢిల్లీ నుంచి శిక్షణ పొందిన వారి నుంచి శిక్షణా తరగతులు. బుధవారంపూతలపట్టు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ.బి యల్ ఓ వారి యొక్క విధులు ఎలా నిర్వహించాలి వారి యొక్క విధివిధానాలను, కొత్త ఓటర్లను చేర్చుకోవడం మరియు మరణించిన వారి ఓట్లను తొలగించడం లాంటి వాటిపై బిఎల్వోలకు శిక్షణ ఇచ్చి తర్వాత శిక్షణపై పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు డీటీలు మహేశ్వరి, మునికృష్ణ బిఎల్ఓలు పాల్గొన్నారు

# శ్రీసిటీని సందర్శించిన కేంద్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శి





### – కార్మికుల గృహ నిర్మాణాలు, సుస్థిర పట్టణాభివృద్ధికి హామీ

శ్రీసిటీ,స్వర్ణ సాగరం జూలై 09, 2025:

కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ కటికితల, ఆ శాఖ ఉన్నతాధికారులతో కలసి బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రణాళిక, ప్రస్థానం, పారిశ్రామిక ప్రగతి గురించి వివరించారు. చర్చల సందర్భంగా, శ్రీసిటీలో అభివృద్ధి చెందుతున్న సామాజిక వసతులపై ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. గృహ సముదాయాలు, విద్యా వసతులు, షాపింగ్ కేంద్రాలు, ఇతర కీలక సౌకర్యాల గురించి హైలైట్ చేశారు. అలాగే ఇక్కడ అమలు చేస్తున్న సమర్థవంతమైన నీటి వనరుల నిర్వహణ, మురుగునీటి రీసైక్లింగ్, ఘన వ్యర్థాల నిర్వహణ, హరితహిత చర్యలు, ఇతర సుస్థిరత కార్యక్రమాలను వివరించారు. టౌన్‌షిప్ ల అభివృద్ధి ద్వారా "వాక్ టు వర్క్" ఆవశ్యకతను ప్రస్తావిస్తూ, ఇందుకోసం అవసరమైన సహకారం అందించాలని కార్యదర్శికి విన్నవించారు. ప్రస్తుత పారిశ్రామిక కార్యకలాపాలు, భవిష్యత్తు విస్తరణ వ్యూహాలు, మౌళిక సదుపాయాలు, నివాస గృహాల డిమాండ్ ముఖ్యంగా డార్మిటరీలు మరియు తక్కువ ఆదాయ వర్గాలకు సరసమైన అద్దె గృహాలపై శ్రీనివాస్ లోతైన చర్చల్లో పాల్గొన్నారు. ఇతర పారిశ్రామిక ప్రాంతాలలో విజయవంతమైన గృహ ప్రణాళికల నమూనాలను అధ్యయనం చేయాలని, కేంద్ర గృహ నిర్మాణశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా వినూత్న ప్రతిపాదనలతో ముందుకు రావాలని ఆయన శ్రీసిటీ బృందానికి సూచించారు. అనంతరం, పారిశ్రామిక ప్రతినిధులతో చర్చల్లో పాల్గొన్న ఆయన, ప్రధానంగా మహిళా ఉద్యోగులకు చౌకధర అద్దె గృహాలను అందుబాటులోకి తేవడంలో ప్రభుత్వ సహకారం, ఇతర అంశాలపై చర్చించారు. సమగ్ర పట్టణాభివృద్ధి మరియు గృహ నిర్మాణాల విషయంలో మంత్రిత్వ శాఖ నుండి పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా శ్రీనివాస్ హామీ ఇచ్చారు. కేంద్ర గృహనిర్మాణశాఖ ఉన్నతాధికారులు శ్రీసిటీ పర్యటనకు రావడం తాము గౌరవ్రపదంగా భావిస్తున్నామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. వారి విలువైన సూచనలు శ్రీసిటీ అభివృద్ధికి మరింత దోహదపడతాయని, ముఖ్యంగా సామాజిక మౌళిక సదుపాయాలు, గృహ వసతులను మెరుగుపరచడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రతినిధులతో చర్చల ద్వారా మౌళిక సదుపాయాలు మరియు కార్మిక నివాసాలకు సంబంధించి వారు తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం దక్కిందన్నారు. పర్యటనలో భాగంగా కేంద్ర కార్యదర్శి శ్రీనివాస్ శ్రీసిటీ పరిసరాలతో పాటు ఆల్‌స్టోమ్ పరిశ్రమను సందర్శించారు. అక్కడ పరిశ్రమ పనితీరు, ఇతర పారిశ్రామిక మౌళిక వసతులను పరిశీలించారు. అద్భుత ప్రణాళిక, కార్యాచరణతో రూపుదిద్దుకున్న శ్రీసిటీ పారిశ్రామిక మరియు ఆర్థిక కేంద్రాన్ని సందర్శించడం ఆనందంగా ఉందంటూ శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఇక్కడి ప్రజలు, ఈ ప్రాంతం, దేశ శ్రేయస్సుకు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. శ్రీసిటీ మరింత వృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహాయ సహకారాలను తమ మంత్రిత్వ శాఖ ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యదర్శితో పాటు కేంద్ర గృహ నిర్మాణశాఖ (అమృత్ పథకం) సంయుక్త కార్యదర్శి ఇషా కాలియా, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఎన్.మౌర్య, MoHUA సాంకేతిక సలహాదారు రోహిత్ కక్కర్, ఇతర సీనియర్ అధికారులు, సూళ్లూరుపేట RDO కిరణ్మయి పాల్గొన్నారు.




## జడ్పీ హైస్కూల్ కి దగ్గర ఉన్న షాపులకు కాపా చట్టం మీద అవగాహన కల్పించిన పోలీస్ సిబ్బంది

వెంకటగిరి, జూలై:9, స్వర్ణసాగరం



వెంకటగిరి టౌన్ పరిధిలోని పాఠశాల మరియు కళాశాలల వద్ద పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న షాపులను తనిఖీ చేసి జరిమానా వేధించడం జరిగింది. పాఠశాల మరియు కళాశాలల వద్ద 200 మీటర్లు లోపు పొగాకు ఉత్పత్తులు అమ్మిన యెడల చెట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెంకటగిరి ఎస్ఐ గారు తెలిపినారు

# అభివృద్ధి నిరోధకుడు మోదీ






### సంపద సృష్టికర్తల పట్ల అలసత్వం తగదు

### 44 కార్మిక చట్టాలు,నాలుగు లేబర్ కోర్టులుగా కార్మికులకు యంన్యాయం చేయబోతున్నారు చెప్పాలని డిమాండ్

### దేశవ్యాప్తంగా 29వ సార్వత్రిక సమ్మెకు స్వచ్ఛందంగా తరలివచ్చిన కార్మికులు,ఉద్యోగ సంఘాలు

స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట,జూలై :

దేశవ్యాప్త 29వ సార్వత్రిక సమ్మె సందర్భంగా సూళ్లూరుపేట పట్టణంలో ఏఐటీయూసీ,సిఐటియు ఆధ్వర్యంలో పురవీధులో ప్రదర్శనతో కేంద్ర ప్రభుత్వం పాలకుడు మోడీపై వ్యతిరేక నినాదాలతో హెూరెత్తిస్తూ.బస్టాండ్ సెంటర్కు చేరుకొని మానవహర ప్రదర్శన చేపట్టారు.ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు దేశంలో సంపద సృష్టికర్తలైన కార్మికుల పట్ల మోదీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుంది.పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాయడంతో కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేకూరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.సిఐటియు జిల్లా నాయకులు వందవాసి నాగరాజు 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా కుదించి కార్మికులకు యంన్యాయం చేయబోతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఇలప నాగేంద్రబాబు ప్రభుత్వ సంస్థలన్నింటినీ ప్రైవేటు వ్యక్తులకు ధార దత్తం చేయడం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలను క్షీణింప చేయడానికి ప్రభుత్వాలు నడుంబిగించాయని,ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని తన పోరాటాల ద్వారా నిరంకుశ ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.అంగన్వాడి యూనియన్ కార్యదర్శి హైమావతి మాట్లాడుతూ ఆశ అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామీణ వ్యవసాయ కార్మికుల మొదలుకొని పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు ఉద్యోగ సంఘాలు అందరూ సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ సుధాకర్ రెడ్డి,నియోజకవర్గ ఎఐటియుసి అధ్యక్షులు రమణయ్య,అధక్షులు శ్రీనివాసులు,సిఐటియు మండల కార్యదర్శి లక్ష్మయ్య చంద్రశేఖర్ రెడ్డి,పద్మనాభయ్య ఏఐటీయూసీ నాయకుల,బాలు,నాగరాజు బాబు,అహ్మద్ భాష,సిపిఎం నాయకులు అల్లయ్య,మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరో మైలురాయిని అధిగమించిన శ్రీసిటీ-వీఆర్వీ పరిశ్రమ







### – ఖతార్ ఎయిర్ లిక్విడ్ సంస్థకు ఉత్పత్తుల ఎగుమతి

శ్రీసిటీ,స్వర్ణ సాగరం జూలై 09, 2025:

శ్రీసిటీలోని క్రయోజెనిక్ ట్యాంకుల తయారీ అగ్రగామి సంస్థ USA చార్ట్ ఇండస్ట్రీస్ కు చెందిన వీఆర్వీ ఆసియా పసిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ, ఖతార్‌లోని ఎయిర్ లిక్విడ్ సంస్థకు అధిక సామర్థ్యం కలిగిన (సూపర్-సైజ్డ్) లిక్విడ్ నైట్రోజన్ స్టోరేజ్ ట్యాంక్‌ను ఎగుమతి చేయడం ద్వారా మరో ప్రధాన మైలురాయిని అధిగమించింది. ఎయిర్ లిక్విడ్ ప్రపంచంలోని ప్రముఖ పారిశ్రామిక వాయువుల తయారీ మరియు సేవల సంస్థ. ఇది 75 కంటే ఎక్కువ దేశాలలో ఆరోగ్య సంరక్షణ, ఏరోస్పేస్ రంగాల పరిశ్రమలకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడంలో ప్రసిద్ధి చెందింది.

ప్రస్తుతం ఎగుమతి చేస్తున్న 47 మీటర్ల పొడవు, 6 మీటర్ల వ్యాసం, 214 టన్నుల బరువు కలిగిన భారీ క్రయోజెనిక్ ట్యాంక్, VRV అధునాతన ఇంజనీరింగ్ సామర్థ్యాలకు ప్రతీకగా నిలుస్తుంది. మంగళవారం ఇందుకు సంబందించిన మొదటి ఎగుమతి ట్యాంకును 192-చక్రాల మల్టీ-యాక్సిల్ వాహనం ద్వారా కృష్ణపట్నం పోర్టుకు తరలించారు. ఈ సరఫరా ద్వారా అంతరిక్ష రంగం అవసరాలకు అనుగుణంగా భారీ క్రయోజెనిక్ నిల్వ ట్యాంకుల తయారీలో ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు వీఆర్వీ కి దక్కింది. ఆత్మనిర్భర్, 'మేక్ ఇన్ ఇండియా' చొరవ మేరకు నిబద్ధత, కృషితో కీలక రంగంలో ఎగుమతులు చేపట్టి మరో మైలు రాయిని అధిగమించిన వీఆర్వీ సంస్థను ప్రశంసిస్తూ, వీఆర్వీ యాజమాన్యానికి సిబ్బందికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో అభినందనలు తెలిపారు. శ్రీసిటీలో ప్రవేశించిన మొట్టమొదటి సంస్థ వీఆర్వీ అని, దిగుమతులకు ప్రత్యామ్నాయంగా ఎగుమతులు చేపడుతూ ప్రపంచ సరఫరా గొలుసుకు దోహదపడుతున్న వీఆర్వీ పనితీరు స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.భారతదేశంలో దాదాపు 17 సంవత్సరాలుగా నాణ్యత, నూతన ఆవిష్కరణలతో VRV సంస్థ, ఇస్రో మరియు USA లోని ఒక ప్రైవేట్ ఏరోస్పేస్ సంస్థతో సహా ప్రముఖ సంస్థలకు విశ్వసనీయ భాగస్వామిగా మారింది. వివిధ ద్రవ వాయువుల నిల్వ, పంపిణీ, బాష్పీభవనం కోసం ఉత్పత్తుల రూపకల్పన మరియు తయారీలో ప్రత్యేకత కలిగిన VRV, క్రయోజెనిక్ సాంకేతికతను మరింత అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తోంది. కోవిడ్-19 సంక్షోభ సమయంలో కీలక పాత్ర పోషించి దేశవ్యాప్తంగా వైద్య ఆక్సిజన్ సిలిండర్లు, నిల్వ ట్యాంకులను VRV సరఫరా చేసింది. శ్రీసిటీ విరాళంగా తిరుపతి స్విమ్స్, బర్డ్, రుయా హాస్పిటల్స్ తో సహా తిరుపతి, నెల్లూరు జిల్లాలలోని ప్రభుత్వ ఆసుపత్రులకు అందచేసిన ఆక్సిజన్ నిల్వ ట్యాంకులను సకాలంలో సరఫరా చేసి వీఆర్వీ ఎంతో సహకరించింది.

# కార్మిక కర్షక చట్టాలను కాపాడుకునేందుకు ఐక్య పోరాటం







## వ్యతిరేక చట్టాలు వెనుకకు తీసుకునే వరకు పోరాటాలకు మేము సిద్ధం

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ఐద్వా మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీర్ మల్లిఖార్జున్

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 09

దేశంలో కార్మిక కర్షక హక్కుల సాధనకు పోరాటాల మార్గమని కర్షక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకునే వరకు ఐక్య పోరాటం సాగించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్ లక్ష్మి అలాగే పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీర్ మల్లిఖార్జున్ వివిధ ప్రజాసంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం దేశవ్యాప్త సమ్మె సందర్భంగా హుజూర్నగర్లో ఐఎన్టియుసి ఆధ్వర్యంలో సిఐటియు,ఏఐటియుసి,ఐఎఫ్టియు,బి ఆర్ ఎస్ కె వి సంఘాలు ఎంపీడీవో ఆఫీసు నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన సభలో ఇరువురు మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం 8 గంటల పని విధానం కావాలని కార్మికులు అనేక పోరాటాలు సాగించారని,పోరాటాల ఫలితంగా అమలైన ఎనిమిది గంటల పని విధానాన్ని నేడు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం 12 గంటలకు మార్చేందుకు నాలుగు లేబర్ కోళ్ల తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాల రాసిందన్నారు.మోడీ 11 సంవత్సరాల కాలంలో స్వతంత్రం వచ్చిన తర్వాత ఎన్నడు లేని విధంగా అనేక దఫాలు దేశవ్యాప్తంగా సమ్మెలు,బందులు జరిగాయన్నారు.ఈపోరాటం పాలకుల తీరుకు నిదర్శనమన్నారు.ఇటీవల కాలంలో రైతాంగానికి సంబంధించిన మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిం దన్నారు. రైతులు,కార్మికులు, వ్యవసాయ కూలీలు బిజెపి ఇతర పార్టీలు 14 నెలల సుదీర్ఘ పోరాటంచేశాయన్నారు.750 మంది వరకు చనిపోయారని,చివరకు గతించడం లేక మోడీ ఆనల్ల చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు.ఈదేశంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తర్వాత అంత పెద్ద పోరాటం ఈ రైతాంగ పోరటమన్నారు.చట్టాలను వెనక్కి తీసుకున్న దొడ్డి దారిని అమలు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. కార్మిక,కర్షక చట్టాలను కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలతో ముందుకు పోవాలన్నారు.మోడీ పాలన అంతవరకు, కార్మిక,కర్షక హక్కులు సాధించుకునేం తవరకు ఈ పోరాటాలు ఆగన్నారు.ఈ సభ శీలం శ్రీను,బెల్లంకొండ గురవయ్య,మేళ్లచెరువు ముక్కంటి,జడ శ్రీను అధ్యక్షతన జరిగింది.ఈ సభలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లావల రాములు,రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఫోటు లక్ష్మయ్య,బి ఆర్ ఎస్ కె వి అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, మహిళా సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఉత్సల సృజన,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం,బ్లాక్ ఐ ఎన్ టి యుసి నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి,తంగేళ్ల వెంకటచంద్ర,గుండు వెంకటేశ్వర్లు,పోసనబోయిన హుస్సేన్,తురక వీరయ్య,శీలం వెంకన్న,వీరబాబు, పాశం రామరాజు ఎలక సోమయ్య గౌడ్,ఎస్కే సైదా,ఇంటి తిరుపయ్య,చలిగంటి జానయ్య, చెవ్వాది సైదులు,రేపాకుల మురళి చిన్న వీరమల్లు,తుమ్మ కొమ్మయోన,ఇందిరాల త్రివేణి,కాకి అజయ్,చంద్రం, కోటేశ్వరరావు,రేపాకుల వీరస్వామి,చింతకాయల మల్లయ్య, చింతకాయల పర్వతాలు,కొప్పెర లాలయ్య,సప్పిడి సావిత్రి,గడ్డం వెంకటమ్మ, శాంతరాజ్యం,చింతల వెంకటమ్మ,సుశీల,కుమారి, లక్ష్మయ్య,దేవకరణ,సైదులు,రేణుక,చింతకాయల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# తవణంపల్లి జడ్పిటిసి ని అభిమానంగా పలకరిస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి.



స్వర్ణసాగరం తవణంపల్లి జూలై 9

వైయస్సార్సీపి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని మార్కెట్ యార్డ్ నందు మామిడి రైతులను పరామర్శించడానికి విచ్చేసిన సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా పలకరించి పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించిన తవణంపల్లి జడ్పిటిసి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్మన్ భారతి మధు కుమార్. అనంతరం మాజీ ముఖ్యమంత్రి జడ్పిటిసి దంపతులను ప్రేమతో ఆప్యాయంగా పలకరించడం జరిగింది.

# అంగన్వాడీ కార్యకర్తల ధర్నా




స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి జూలై 9:-

చిత్తూరు జిల్లా బరెడ్డిపల్లి చెక్ పోస్ట్ నాలుగు రోడ్ల కూడలిలో అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. తమకు కనీస వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వెట్టిచాకిరి నుంచి తప్పించాలని కోరారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని నినాదాలు చేశారు. ధర్నాతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి.




# జనసేనలోకి వైసిపి జడ్పీటీసీలు కండువా కప్పి ఆహ్వానించిన డిప్యూటీ సీఎం



జంగారెడ్డిగూడెం స్వర్ణసాగరం

జనసేనలోకి వైసీపీ జెడ్పీటీసీలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకి చెందిన నలుగురు జెడ్పీటీసీలు వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు. బుధవారం సాయంత్రం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కండువా కప్పి వారందరినీ పార్టీలోకి ఆహ్వానించారు. జెడ్పీటీసీ సభ్యులు జంగారెడ్డిగూడెం పొల్నాటి శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెం జెడ్పీటీసీ సభ్యులు ముత్యాల ఆంజనేయులు, అత్తిలి జెడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి, పెరవలి జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రజని పార్టీలో చేరారు, తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, ఆధ్వర్యంలో వీరంతా జనసేనలో చేరారు, రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంలో పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, తమను అమితంగా ఆకట్టుకున్నాయని జెడ్పీటీసీలు చెప్పారు. ప్రజా ప్రతినిధులకు సైతం వైసీపీలో గౌరవం లేదని, గత మూడున్నరేళ్లుగా ఆ పార్టీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామన్నారు.,జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఏపీ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శ్రీబాలనాగాలమ్మ దేవాలయంలో సుమంగళి పూజలు







స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలో శ్రీబాల నాగలమ్మ దేవాలయంలో బుధవారం సుమంగళి పూజలు ఘనంగా నిర్వహించారు.బాలనాగాలమ్మ 19వ వార్షికోత్సవ గురు పూర్ణిమ పురస్కరించుకొని జూలై ఆరవ తేదీ నుంచి 10వ తేదీ వివిధ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే బుధవారం ఆలయ ప్రాంగణంలో నిర్వాహకురాలు రేవతమ్మ ఆధ్వర్యంలో సాయంత్రం ఐదు గంటల నుంచి 7 గంటల వరకు సుమంగళి పూజ పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ పూజలో మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సుమంగళి పూజా జరిపించుకున్నారు.ప్రత్యేక అర్చకులు చంద్ర శర్మ మహిళలతో సుమంగళి పూజలు చేయించారు. పెళ్లయిన మహిళలు వారి భర్తలు సజీవంగా ఉన్నప్పుడు మరణించిన స్త్రీల ఆశీర్వాదం కోసం సుమంగళి పూజ ఆచరించడం సాంప్రదాయ సిద్ధంగా వస్తున్నట్టు ఈ సందర్భంగా అర్చకుడు చంద్ర శర్మ పేర్కొన్నారు.సుమంగళి పూజలు ఆచరించడం వల్లకుటుంబంలో శ్రేయిస్సు,ఆనందం,ఐశ్వర్యంతో పాటు శు భకార్యాలు కూడా నెరవేరుతుందని నమ్మికం. దీంతోపాటు వైవాహిక జీవితాన్ని సుఖమయం చేసుకోవడానికి,దుష్ట శక్తుల నుండి రక్షణ కోసం మహిళలు సుమంగళి పూజ ఆచరించడం జరుగుతోంది.ఈ నేపథ్యంలో పసుపు,కుంకుమ, పువ్వులు,పండ్లు, వక్కలు,తమలపాకులు, గాజులు వంటి మంగళ ద్రవ్యాలతో సుమంగళి పూజ నిర్వహించారు.అనంతరం బాల నాగాలమ్మ దేవతకు నైవేద్యం సమర్పించి విశేష పూజలు చేశారు.అంతకు మునుపు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో శాస్త్రోత్తంగా గోపూజ నిర్వహించడం జరిగింది. బాల నాగాలమ్మకు మహా హారతి అనంతరం భక్తులందరికీ నిర్వాహకులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బాలనాగాలమ్మ భక్త బృందం పాల్గొన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి నాగలాపురం -స్వర్ణ సాగరం జులై 09: దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రమైన నాగలాపురం మండల తహసిల్దార్ కార్యాలయం నుండి ఆర్టీసి బస్టాండ్ వరకు సిఐటియు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఆర్. మురుగేష్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల మెడపై కత్తి పెట్టారని విమర్శించారు. స్వాతంత్రం పూర్వం నుండి సాధించుకున్న కార్మికులచట్టాలను నేడు మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి,రోజుకు ఆరువందల రూపాయలు కూలీ ఇవ్వాలని,బడ్జెట్లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని,విద్యుత్తు ప్రైవేటీకరణ ఆపాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయొద్దని డిమాండ్ చేశారు.రైతులు,వ్యవసాయ కూలీలు, కౌలు రైతులకు రుణమాఫీ అని చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ నిధులను తక్షణమే విడుదల చేయాలని,బలవంతపు భూసేకరణ ఆపాలని డిమాండ్ చేశారు. చెరుకు రైతుల బకాయిలు చెల్లించి, ఫ్యాక్టరీలను తెరిపించాలని డిమాండ్ చేశారు. మామిడి రైతులకు ప్రోత్సాహం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ధరల స్థిరీకరణ నిధి నుండి రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న నాగలాపురం కూలీలు ఉపాధి పనుల వద్ద నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దినమని, ద్రాక్షాయని,రూబీ,అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జయంతి,సావిత్రి,కల్పన, మోహన గీత,గంగా,కామాక్షి, లోకేశ్వరి, నాగలక్ష్మి, జయలక్ష్మి ,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు అను,గీత, చంద్ర, మునిలక్ష్మి,కోకిల,మునెమ్మ గారెమ్మ,లతా,లక్ష్మి,జయ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం కల్పించిన ఎమ్మెల్సీ కంచర్లశ్రీకాంత్



శాంతిపురం స్వర్ణసాపురం న్యూస్

శాంతిపురం మండలం మఠం పంచాయతీ లోని జడ్పీ హైస్కూల్ శాంతిపురం నందు ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు విద్యార్థుల త్రాగునీటి సౌకర్యార్థం స్వచ్ఛమైన నీరు అందించాలనే ఆలోచన మేరకు R O Plant ను ప్రారంభించిన ప్రభుత్వ WHIP తూర్పు రాయలసీమ పట్టభద్రుల MLC, కుప్పం సమన్వయ కమిటీ చైర్మన్ శ్రీ DR.కంచర్ల శ్రీకాంత్ గారు, శాంతిపురం మండల పార్టీ అధ్యక్షులు శ్రీ భాష్యం విశ్వనాథ నాయుడు గారు,cluster ఇంచార్జి లు, యూనిట్ ఇంచార్జి లు,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రారంభించడం జరిగింది

# లేబర్ కోడ్ రద్దుచేసి కార్మికులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు





## భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు షేక్ సైదా

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 09

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండల కేంద్రంలో బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు రాస్తారోక చేపట్టి బందులో పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టే వ్యతిరేక విధానాలను ఖండిస్తూ అలాగే కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ రద్దుచేసి కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని 60 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికులకు పింఛన్ మరియు హెల్పర్ బోర్డు బోర్డులో పెండింగ్ క్లెయిమ్స్ వెంటనే అమలు చేయాలాని అలాగే వెల్ఫేర్ బోర్డులో మళ్లించిన డబ్బులు యధావిధిగా జమ చేయాలిఘ కేంద్ర ప్రభుత్వాన్ని ఖండిస్తూ ఈరోజు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని ఈ ధర్నాను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ సైదా గౌరవ అధ్యక్షులు బంకా శ్రీనివాసరెడ్డి ప్రధాన కార్యదర్శి వినాయకరావు కోశాధికారి ఏరియా గౌరవ అధ్యక్షులు మన్యం సైదులు నాగుల్ మీరా సెంట్రింగ్ నాగులు సెంట్రింగ్ హుస్సేన్ సెంట్రింగ్ నాగయ్య టైల్స్ భూపతి శీను నాగయ్య దాసరి రాంబాబు కంచు పాటి శ్రీను రాధారెడ్డి నారాయణ మేస్త్రి నవీన్ కర్ని శ్రీను తదితరులు పాల్గొని ఈ యొక్క సమ్మెను విజయవంతం చేశారు.

# "సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం"



## మాచర్ల వారి పాలెం లో ఎమ్మెల్యే సోమిరెడ్డి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 9

మండలంలోని మాచర్ల వారి పాలెం గ్రామంలో బుధవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కూటమిపాలనలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు చేపట్టిన అభివృద్ధి రానున్న అమలు చేయబోతున్న పథకాలు ప్రజలకు వివరించారు. ఈ ప్రచారంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర స్థానిక టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# శాంతిపురం మండలంలో తారు రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్సీ కల్చర్లశ్రీకాంత్



శాంతిపురం స్వర్ణ సాగరం న్యూస్

శాంతిపురం మండలంలోనిరాళ్ళబుదుగురు పంచాయతీలోముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు 7 వ మైలు నుండి రాళ్ళబుదుగురు మీదుగా కర్ణాటక బార్డర్ వరకు రెండు లైన్ల BT రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన ప్రభుత్వ WHIP తూర్పు రాయలసీమ పట్టభద్రుల MLC, కుప్పం సమన్వయ కమిటీ చైర్మన్ ço DR.కంచర్ల శ్రీకాంత్ సార్ గారు, రాష్ట్ర పార్టీ ఆర్గనైసింగ్ సెక్రటరీ Dr. సురేష్ గారు, శాంతిపురం మండల పార్టీ అధ్యక్షులు శ్రీ భాష్యం విశ్వనాథ నాయుడు గారు,cluster ఇంచార్జి లు, యూనిట్ ఇంచార్జి లు,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రారంభించడం జరిగింది

# బూత్ లెవల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం






కనిగిరి స్వర్ణ సాగరం జులై 09

రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గములలో భారత ఎన్నికల సంఘం - ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ (IIIDEM) ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ ( ఎలక్టోరల్ మేనేజ్మెంట్)శిక్షణ కార్యక్రమములు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగాప్రకాశం జిల్లాలో 113 కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోతేదీ. 09.07.2025 న,వెలిగండ్ల మండల పరిధిలోని బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణా కార్యక్రమమును శ్రీయుత కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయము నందు నిర్వహించడ మైనది". ఈ కార్యక్రమమునకు శ్రీయుత ఎన్నికల నమోదు అధికారి %డ%కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్ రెడ్డి, వెలిగండ్ల తహసీల్దార్యన్.వాసు,ఎ.ఎస్.ఓ పి వి రమణా రెడ్డి,కనిగిరి ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రవిచంద్ర,ట్రైనర్ డి.నాగేశ్వర రావు మరియు ఇతర సిబ్బంది పాల్గొని యున్నారు.

## మరో మైలురాయిని అధిగమించిన శ్రీసిటీ-వీఆర్వీ పరిశ్రమ



### - ఖతార్ ఎయిర్ లిక్విడ్ సంస్థకు ఉత్పత్తుల ఎగుమతి

స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు శ్రీసిటీలోని క్రయోజెనిక్ ట్యాంకుల తయారీ అగ్రగామి సంస్థ యు ఎస్ ఏ చార్ట్ ఇండస్ట్రీస్ కు చెందిన వీఆర్వీ ఆసియా పసిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ, ఖతార్లోని ఎయిర్ లిక్విడ్ సంస్థకు అధిక సామర్థ్యం కలిగిన (సూపర్-సైజ్డ్) లిక్విడ్ నైట్రోజన్ స్టోరేజ్ ట్యాంక్ను ఎగుమతి చేయడం ద్వారా మరో ప్రధాన మైలురాయిని అధిగమించింది. ఎయిర్ లిక్విడ్ ప్రపంచంలోని ప్రముఖ పారిశ్రామిక వాయువుల తయారీ మరియు సేవల సంస్థ. ఇది 75 కంటే ఎక్కువ దేశాలలో ఆరోగ్య సంరక్షణ, ఏరోస్పేస్ రంగాల పరిశ్రమలకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడంలో ప్రసిద్ధి చెందింది.ప్రస్తుతం ఎగుమతి చేస్తున్న 47 మీటర్ల పొడవు, 6 మీటర్ల వ్యాసం, 214 టన్నుల బరువు కలిగిన భారీ క్రయోజెనిక్ ట్యాంక్, వి ఆర్ వి అధునాతన ఇంజనీరింగ్ సామర్థ్యాలకు ప్రతీకగా నిలుస్తుంది. మంగళవారం ఇందుకు సంబందించిన మొదటి ఎగుమతి ట్యాంకును 192-చక్రాల మల్టీ-యాక్సిల్ వాహనం ద్వారా కృష్ణపట్నం పోర్టుకు తరలించారు.

## కనీస వేతనాలు ఇవ్వాలి




నాగలాపురం -స్వర్ణ సాగరం జులై 09

: దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రమైన నాగలాపురం మండల తహసిల్దార్ కార్యాలయం నుండి ఆర్టీసి బస్టాండ్ వరకు సిఐటియు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఆర్. మురుగేష్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల మెడపై కత్తి పెట్టారని విమర్శించారు. స్వాతంత్రం పూర్వం నుండి సాధించుకున్న కార్మికులచట్టాలను నేడు మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి,రోజుకు ఆరువందల రూపాయలు కూలీ ఇవ్వాలని,బడ్జెట్లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని,విద్యుత్తు ప్రైవేటీకరణ ఆపాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయొద్దని డిమాండ్ చేశారు.రైతులు,వ్యవసాయ కూలీలు, కౌలు రైతులకు రుణమాఫీ అని చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ నిధులను తక్షణమే విడుదల చేయాలని,బలవంతపు భూసేకరణ ఆపాలని డిమాండ్ చేశారు. చెరుకు రైతుల బకాయిలు చెల్లించి, ఫ్యాక్టరీలను తెరిపించాలని డిమాండ్ చేశారు. మామిడి రైతులకు ప్రోత్సాహం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ధరల స్థిరీకరణ నిధి నుండి రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న నాగలాపురం కూలీలు ఉపాధి పనుల వద్ద నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దినమని, ద్రాక్షాయని ,రూబీ,అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జయంతి,సావిత్రి,కల్పన, మోహన గీత,గంగా ,కామాక్షి,లోకేశ్వరి, నాగలక్ష్మి, జయలక్ష్మి ,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు అను, గీత,చంద్ర,మునిలక్ష్మి,కోకిల,మునెమ్మ మారెమ్మ,లతా,లక్ష్మి,జయ,తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి ఎస్సీ విభాగ కమిటీ సెక్రటరీగా జి శేఖర్



స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు ఇరుగుళం గ్రామస్తుడు వైఎస్ఆర్సిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్సీ విభాగ కమిటీ సెకరెటరీగా గ్రామ సర్పంచ్ జి.శేఖర్ నియమితులయ్యారు.రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ విభాగ కమిటీ సెక్రటరీగా నియమించారు.ఈ నేపథ్యంలో వైఎస్ఆర్సిపి మండల నాయకుడు, ఇరుగుళం గ్రామ సర్పంచ్ శేఖర్ ఎస్సై విభాగ కమిటీ సెక్రటరీగా నియమిస్తూ సోమవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్సీ విభాగ కమిటీ సెక్రటరీగా జి.శేఖర్ నియమితులు కావడంతో స్థానిక వైఎస్ఆర్సిపి నేతలు,కార్యకర్తలు,దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


## వైఎస్ఆర్సిపి యువజన విభాగ కమిటీ సెక్రటరీగా బెల్ట్ రమేష్



స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు సర్పంచ్ వైఎస్ఆర్సిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన విభాగ కమిటీ సెకరెటరీగా బెల్ట్ రమేష్ నియమితులయ్యారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి యువజన విభాగ కమిటీ సెక్రటరీగా నియమించారు.ఈ నేపథ్యంలో వైఎస్ఆర్సిపి మండల నాయకుడు బెల్ట్ రమేష్ యువజన విభాగ కమిటీ సెక్రటరీగా నియమిస్తూ సోమవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన విభాగ కమిటీ సెక్రటరీగా బెల్ట్ రమేష్ నియమితులు కావడంతో స్థానిక వైఎస్ఆర్సిపి నేతలు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సచివాలయం సిబ్బంది గైర్హాజర్ పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన-ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి స్వర్ణ సాగరం జులై 09

ప్రజలకు సేవలందించాల్సిన సచివాలయం సెక్రటరీలు ఫీల్డు పేరుతో విధులకు డుమ్మా కొడితే ఉపేక్షించేది లేదని కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తెలిపారు. బుధవారం వెలిగండ్ల మండలం ఇమ్మడి చెరువు సచివాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు.విధులకు గైర్హాజరులో ఉన్న ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది పనితీరు మార్చుకొని ప్రజలకు సేవలందించ్చాలన్నారు.సచివాలయం ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల నుండి వచ్చిన సమస్యలను స్వీకరించుకొని క్షేత్రస్థాయిలో పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు.అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆయన హెచ్చరించారు.విధులు పట్ల నిర్లక్ష్యంగా వహించినట్లయితే ఉన్నతాధికారుల దృష్ట్యా ప్రభుత్వ పరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

## ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణం ఆటోలే



కనిగిరి స్వర్ణ సాగరం జులై 09

కనిగిరిలో ట్రాఫిక్ సమస్యకు ఆటోలు ప్రధాన కారణం అవుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్యాసింజర్ దొరికితే చాలు వెనుక ముందు చూడకుండా ఆటోలు ఆపడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. అంతేకాకుండా అనుచిత డ్రైవింగ్ ప్రవర్తనలు కూడా ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయన్నారు. ముఖ్యంగా బస్టాండ్ లల్లో కూడలి వద్ద పరిస్థితి మరీ దారుణంగా ఉందని ప్రజలు వాపోతున్నారు.పోలీసులు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్







కనిగిరి స్వర్ణ సాగరం జులై 09

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ను బుధవారం నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన పిల్లి కృష్ణ మోహన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం కనిగిరి మునిసిపల్ కమీషనర్ గా పిల్లి కృష్ణమోహన్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు.ప్రస్తుతం ఈయన అమరావతిలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా పనిచేస్తూ బదిలీపై కనిగిరికి వచ్చారు.కనిగిరి మున్సిపాలిటీలో పాలన పారదర్శకంగా సాగాలని ప్రజలు సమస్యలకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చి వాటి పరిస్కారానికి కృషి చేయాలని కమిషనర్ కు ఎమ్మెల్యే సూచించ్చారు.అనంతరం మునిసిపల్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది పట్టణ ప్రముఖులు నూతన కమీషనర్ ను సన్మానించారు.ఈ సందర్భంగా నూతన కమీషనర్ పిల్లి కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ కనిగిరి పురపాలక సంఘంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

# వైసీపీ నాయకుడు ప్రసన్న లాంటి చీడపురుగులను రాజకీయాలనుండి బహిష్కరించాలి....

విడవలూరు, స్వర్ణ సాగరం జులై 9:

మండలంలోని వరిని ,దండిగుంట, వీరారెడ్డిపాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమానికి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని,ఇంటింటికి తిరిగి టిడిపి సంవత్సరపాలన ఎలావుందో ప్రజలను అడిగి తెలుసుకున్నారు .అదేవిధంగా గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకున్నారు .ఈ సందర్భంగా ఎంయల్ఏ మాట్లాడుతూ , తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కొక్కొక్కటిగా నెరవేరుస్తూ రాబోయే రోజుల్లో రైతులకు అన్నదాత సుఖీభవ ,మహిళలకు ఫ్రీ బస్సు ,ఆటోడ్రైవర్ల నగదు అందించబోతున్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు .వరిని ,దండిగుంట గ్రామాల్లోని వైసిపి సర్పంచ్ అయినప్పటికీ జగనన్న కాలనీల్లో మట్టి తొలినుంచి పార్టీలకు అతీతంగా తెలుగుదేశం పాలనా ఉంటుందని నిరూపించడం జరిగిందని , మహిళలపై అనుచితవ్యాఖ్యలు చేసిన వైసిపి నాయకుడు ప్రసన్న లాంటి చీడపురుగును ప్రజలే పారదోలుతారని అన్నారు .కష్టకాలంలో ఉన్న సమయంలో



నాకు అండగా నిలిచినా ప్రతి కార్యకర్తను మర్చిపోనని ,కార్యకర్తలు ఏదైనా సమస్యవుంటే తన దృష్టికి తీసుకెళ్లాలని ఎటువంటి సమస్యనైనా పరిష్కరించి కార్యకర్తలను కాపాడుక ుంటామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి , వంశీకృష్ణారెడ్డి , చెముకుల చైతన్య కృష్ణ , శ్రీహరి రెడ్డి , సత్యం రెడ్డి స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు .

# దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న నాయుడుపేట కార్మికులు






**నాయుడుపేట స్వర్ణ సాగరం జూలై 9**

దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం నాయుడుపేట పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల కథం తొక్కారు. నాయుడుపేట సిఐటియు కార్యాలయం నుండి బయలుదేరిన ర్యాలీ బజారు వీధుల మీదగా అంబేద్కర్ బొమ్మ వద్దకు వెళ్లి మానవహారం నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు లక్ష్మీ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పెట్టుబడిదారులకు లాభాలు చేకూరుస్తూ, కార్మికులపై ఉక్కు పాదం మోపుతుంటే ప్రశ్నించాల్సిన రాష్ట్ర పార్టీలు టిడిపి,జనసేన బిజెపితో కూటమిగా చేరి కార్మికులకు నష్టం చేకూర్చే చట్టాలను బలపరుస్తున్నారని విమర్శించారు.కూటమి ప్రభుత్వ విధానాలు కార్మికులు ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో వారికి గట్టిగా బుద్ధి చెప్తారని అన్నారు.సిఐటియు మండల నాయకులు శివకవి ముకుందా,ఎస్ మహేష్ బాబు మాట్లాడుతూ కార్మికులకు నష్టాలు కలిగించే చట్టాలు ప్రజలు కార్మికులు కరోనాతో బాధపడుతున్న తరుణంలో చట్టాలను తెచ్చారన్నారు.కార్మికులకు పాత చట్టాలలో సుప్రీంకోర్టు కనీస వేతన చట్టం అమలు చేయాలని సూచించినట్లు గుర్తు చేశారు. కాగా లేబర్ అధికారులు ఈ చట్టం కార్మికులకు అమలు చేస్తున్నారా లేదా అని పట్టించుకోలేదన్నారు. పిఎఫ్,ఈఎస్ఐ,బోనస్ కాస్త కో స్తా పోరాడి సాధించుకుంటున్నారనితెలిపారు. ప్రస్తుతం కొత్త కార్మిక చట్టాలు 42 చట్టాలను నాలుగు కోడలుగా మార్చి పోరాడే హక్కు లేకుండా ఈ చట్టంలో కనపరిచారని అన్నారు.ఈ కొత్త చట్టాలను రద్దు చేయాలని ఈరోజు కార్మికులు పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమయ్యారని అన్నారు.రాబోయే రోజుల్లో ఈ చట్టాలను రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో క్యారదార్ కమిటీ సభ్యులు అబ్దుల్లా, అంగనవాడి ప్రాజెక్టు ఎన్ శ్యామలమ్మ,ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు సుజాత,పెళ్లకూరు మండల నాయకులు మణమ్మ, మధ్యాహ్నం భోజనం జిల్లా కార్యదర్శి కే విజయమ్మ,మండల నాయకులు వనమ్మ,ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు రమణయ్య,వ్యాన్ డ్రైవర్ల యూనియన్ నాయకులు మస్తాన్ రెడ్డి,గిరిజన సంఘం నాయకులు మణెమ్మ,ఆవాజ్ కమిటీ సభ్యులు షేక్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన





**సీఐ ఖాజావలి**

**కనిగిరి స్వర్ణ సాగరం జులై 09**

బాలికలపై లైంగిక వేధింపులు బాల్య వివాహలు సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యార్థినీలు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి సీఐ ఖాజావలి తెలిపారు.ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో కనిగిరి షేక్ ఖాజావలి కనిగిరి ఎస్సై టి శ్రీరామ్ కనిగిరి టౌన్ లోని ప్రభుత్వ హైస్కూల్ నందు బుధవారం విద్యార్థి విద్యార్థులతో సమావేశమై మహిళలు మరియు బాలికలపై జరుగుతున్న లైంగిక నేరాలపై,రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలు –తీసుకోవలసిన జాగ్రత్తలు గుడ్ టచ్ –బ్యాడ్ టచ్ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ అవే విషయాలను వారి తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. రోడ్డు ప్రమాధాలు నివారణకు తీసుకోవాల్సిన నియమాలను పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలంటూ కార్మికులు చేపట్టిన సమ్మె




**నాయుడుపేట స్వర్ణ సాగరం జూలై 9**

కేంద్రకార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెపిలుపుమేరకు తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ కార్యక్రమాలు కార్మికులు నిరసన ర్యాలీ చేపట్టారు.మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం గాంధీ మహాత్మునికి విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని దగా చేస్తూ అనేక నిర్ణయాలు తీసుకోవడం విడ్డూరం ఉందని తెలిపారు.29 కార్మిక చట్టాల్ని నాలుగు లేబర్ కోడ్ లు గా మారుస్తూ కార్మికులకి రక్షణ లేకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎనిమిది గంటల పని విధానంలో 12 గంటలు పని విధానం తీసుకొచ్చే ప్రయత్నం దుర్మార్గమైందని తెలిపారు. గతంలో సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయడంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని మండిపడ్డారు.తక్షణం నాయుడుపేట మున్సిపాలిటీ కార్మికుల్ని ఆప్కాస్ లో నమోదు చేయాలని,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలు పరిష్కారం పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నెలవల హరికృష్ణ,మధు,మైలారి శ్రీనివాసుల ,రమణమ్మ,ఆరావళి తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన సార్వత్రిక కార్మిక సమ్మె

## కదం తొక్కిన కార్మిక దండు



**రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 09**

కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న కార్మిక, కర్షక చట్టాలకు వ్యతిరేకంగా రేణిగుంటలో బుధవారం సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక కార్మిక సమ్మె ప్రదర్శన విజయవంతంగా జరిగింది. నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలంటూ కదం తొక్కారు. రేణిగుంట సిఐటియు కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం మీదుగా ప్రదర్శనగా వెళ్లి ఆర్టీసీ బస్టాండు గాంధీ విగ్రహం సర్కిల్ వద్ద కార్మికులతో మానవహారం చేపట్టారు. అనంతరం సాయిబాబా గుడి వీధి నుండి సబ్ రిజిస్టర్ ఆఫీస్ అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్రదర్శనను ముగించడం జరిగింది. ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ రావు మాట్లాడుతూ మోడీ పాలనలో కార్మిక, కర్షక వర్గం పెను ప్రమాదంలో పడిందని అన్నారు. కార్మికులను కట్టు బానిసలను చేసి కార్పొరేట్లకు ఊడిగం చేయించేలా నాలుగు లేబర్ కోడ్లు ఉన్నాయని ధ్వజమెత్తారు. పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించి, స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విధంగా కనీస వేతన చట్టాలను అమలు చేయకుంటే 2029 జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మోడీ పాలనకు కార్మికులు ఘోరీ కడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు కాన్జేరి సెల్వరాజ్, అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి ధనమ్మ, సెక్టార్ లెటర్ల అంబిక, ధరణి, విజయ, సంఘమిత్ర మండల కార్యదర్శి లక్ష్మి, మనీలా, సిపిఎం పార్టీ ఎంపిటీసీ సభ్యురాలు రాజేశ్వరి, లారీ యూనియన్ నారాయణ, బిల్డింగ్ ఉపాధ్యక్షులు రాజశేఖర్, శివానందం, సత్య శ్రీ, ఆటో యూనియన్ నాయకురాలు దీప, రైతు సంఘం నాయకులు ముని రామయ్య, మహిళా సంఘం భారతి, ఈశ్వరమ్మ, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి మునిస్వామి, బస్సు డ్రైవర్ యూనియన్ నాయకులు కౌశిక్, ముని, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వెంకటరమణ పాల్గొని కార్మిక సమ్మెకు మద్దతు తెలిపారు.

# విద్యార్థుల సేఫ్ జోన్ క్యాంపస్ లక్ష్యంగా పొలీస్



**రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 09**

జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా గాజులమండ్యం పోలీస్ స్టేషన్ సీఐ మంజునాథ్ రెడ్డి తమ స్టేషన్ సిబ్బందితో కలిసి కే ఆర్ సీ కాలేజ్ లో సైబర్ నియంత్రణ, మాదక ద్రవ్య నియంత్రణ ప్రలోభాలకి విద్యార్థులకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటి వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను కూలంకుషంగా వివరించారు.

# సింగిల్ విండో అధ్యక్షుడిగా నాగరాజు నాయుడు



**స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి జూలై 9:-**

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండల సింగిల్ విండో అధ్యక్షుడిగా నాగరాజు నాయుడు బుధవారం నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నాగరాజు నాయుడుతో పాటు డైరెక్టర్లుగా దివాకర్ రెడ్డి, విశ్వనాథ్ కూడిన త్రీ మ్యాన్ కమిటీని నియమించింది. పదవి రావడానికి కృషి చేసిన బైరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు కిశోర్ గౌడ్ను సన్మానించారు. సింగిల్ విండో అభివృద్ధికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# జనసేనలో చేరిన ఆర్య వైశ్య ప్రముఖులు





**కనిగిరి స్వర్ణ సాగరం జులై 09**

జనసేన పార్టీలో ఆర్య వైశ్య ప్రముఖులు బుధవారం సాయంత్రం చేరారు.చార్టెర్డ్ అకౌంటెంట్,రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు శ్రీ పెనుగొండ సుబ్బారాయుడు, శ్రీశైలం వైశ్య సత్ర సముదాయం అధ్యక్షులు శ్రీ దేవకీ వెంకటేశ్వర్లు,కాశీ అన్నపూర్ణ చౌల్ట్రీస్ అధ్యక్షులు శ్రీ భవనాసి శ్రీనివాస్ డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు. కులమతాలకు అతీతంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజల కోసం చేస్తున్న కార్యక్రమాలు,అవినీతి రహిత పాలనకు ఆకర్షితులై జనసేనలో చేరినట్టు వారు తెలిపారు.శ్రీ పవన్ కళ్యాణ్ ఆలోచనలు,సిద్ధాంతాలు రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సమ్మె లో పాల్గొన్న మెడికల్ రెప్స్ రాష్ట్ర నాయకుడు రామకృష్ణ



**రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 09**

దేశ వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా తిరుపతి నగరంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సుమారు 200 యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని, సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976 యధాతదంగా అమలు చేయాలని, సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ కు చట్టబద్ధమైన పని పద్ధతులు కల్పించాలని, ప్రభుత్వాసుపత్రులు వైద్య కళాశాలలో మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్ లకు ప్రవేశం పై నిషేధం ఎత్తివేయాలని, సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులకు రిటైర్డ్ అయిన తర్వాత కనీస పెన్షన్ తొమ్మిది వేలుగా నిర్ణయించాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి రెండు ప్రధానమైన డిమాండ్లు సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులకు కనీస వేతనం 26910 గా ప్రకటించాలి, ఉద్యోగులకు ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలి అలాగే సేల్స్ పేరుతో యాజమాన్యాలు చేస్తున్న వేధింపులను మరియు ఆగడాలు అరికట్టాలి ఎలక్ట్రానిక్ పరికరాలతో ట్రాకింగ్ చేస్తూ సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ గోప్యతకి భంగం కలిగించకూడదని ఈ సమ్మె సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమ్మెలో రాష్ట్ర కమిటీ సభ్యులు యం.ఆనంద్ జిల్లా కార్యదర్శి, బి కిరణ్ జిల్లా అధ్యక్షుడు, రవీంద్రారెడ్డి, శ్రీనివాసులు, మహేష్, అజయ్, గాంధీ, రాజగోపాల్ తో పాటు మెడికల్ రెప్స్ సేల్స్ రంగానికి చెందిన పలువురు యూనియన్ సభ్యులైన రేణిగుంట మండల వాస్తవ్యులు కూడా పాల్గొని ధర్నా ని విజయవంతం చేసారు.

# మ్యాంగో మార్కెట్ ఆవరణములో రైతులను పరామర్శించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి.

**గిట్టుబాటు ధర లేక జగన్ ముందు కన్నీళ్లు పెట్టుకున్న రైతన్నలు.కూటమి ప్రభుత్వం కేజీకి 12రూపాయలు ఇవ్వలేదని మొరపెట్టుకున్న రైతులు.**

**ఏడాదికాలం కష్టపడిన పంట కేజీకి మూడు రూపాయలు.**



**చిత్తూరు జిల్లా /బంగారుపాలెం జూలై 9.**

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలో బుధవారం రైతుల కష్టసుఖాలు తెలుసుకునేందుకు బెంగళూరు నుండి బంగారు పాల్యం కు ఎలిఫ్యాడ్ నందు ఉదయం 11:30 గంటలకు రావడం జరిగింది. తదుపరి హైవే బైపాస్ నుండి రెండు గంటల పాటు రైతులను పరామర్శించుకుంటూ, మామిడికాయలను రైతులు ట్రాక్టర్లలో తీసుకొచ్చి పడవేసిన దృశ్యాలను గమనిస్తూ మ్యాంగో మార్కెట్ నందు మధ్యాహ్నం 1:30 గంటలకు వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మ్యాంగో మార్కెట్ నందు ప్రవేశించారు. బంగారుపాలెం మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఏడాది కాలం కష్టపడి పండించిన మామిడి కాయల గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మామిడికాయల మండి చేరుకొని రైతు సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం రైతులు పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్న విషయంపై రైతులనుఅడిగి తెలుసుకున్నారు. ఒకకేజీ మామిడికాయల కు మూడు రూపాయలు ఇస్తున్నారని రైతులు మాజీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మూడు రోజుల క్రితం రెండు రూపాయల మాత్రమే రైతుకు గిట్టుబాటు ధర పలికింది. ఇందుకు స్పందించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిఏడాది కాలం పండించిన మామిడికాయలకు గిట్టుబాటు ధర లేక రైతులు కనీసం కూటమి ప్రభుత్వం నిర్ణయించిన ఎనిమిది రూపాయలైనా కేజీకి ఇస్తే రైతు సంతోషంగా ఉండవచ్చునని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నాలుగు రూపాయలు కలిపి 12 రూపాయలు వస్తుందని భావించిన రైతులు చివరికి ఏడు రూపాయల వరకు అమ్ముకోవాల్సి వచ్చే పరిస్థితి వచ్చింది. అది కూడా ర్యాంపుల వారు, ఫ్యాక్టరీ ల వారు డబ్బులు ఎప్పుడు ఇస్తారో కూడా రైతుకు తెలపడం లేదు. తమిళనాడు కర్ణాటక నుంచి వచ్చే వ్యాపారస్తులు ప్రస్తుతం బంగారు పాల్యం కు వ్యాపారానికి రావడం లేదు. ఈ కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒకటి కూడా నెరవేర్చకపోవడం దారుణంగా ఉందని అన్నారు. రైతులకు ప్రభుత్వం మామిడికాయల ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగిన మామిడి రైతులు మా బాధలు ఎవరితో చెప్పుకోవాలి అంటూ మ్యాంగో మార్కెట్ లోకి అనుమతులు లేకున్నా ప్రవేశం చేశారు. దీంతో పోలీసులకు కొంతసేపు చిరాకు వేసి మామిడి రైతులను ఏమీ మాట్లాడలేని పరిస్థితి ఏర్పడింది. మీపై కేసులు పెడతామని చెప్పిన రైతులు ఏమాత్రం పట్టించుకోక మధ్యాహ్నం 12 గంటల తర్వాత మ్యాంగో మార్కెట్లోకి ప్రవేశించారు. తదుపరి ఒకటిన్నర గంటల తర్వాత జగన్తో ర్యాలీలో వేలాది సంఖ్యలో మార్కెట్లోకి మామిడి రైతులు దూసుకు రావడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగే విధంగా కేంద్రానికి లేఖ పంపుతానని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ప్రముఖ వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ప్రభాస్ సినిమాలో చేసి తప్పు చేశా.. సెకండ్ హీరో అని చెప్పి మోసం చేశారన్న నటుడు

రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ రాజా సాబ్. ఈ సినిమాకు మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ సినిమా పై అంచనాలను భారీగా పెంచేశాయి. ముఖ్యంగా ప్రభాస్ లుక్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ సినిమాతో పాటు సలార్ 2, కల్కి 2, హనూ రాఘవపూడి దర్శకత్వంలో ఓ సినిమా, సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాల షూటింగ్స్ జెట్ స్పీడ్ తో జరుగుతున్నాయి. ప్రభాస్ సినిమాలన్నీ ఇప్పుడు పాన్ ఇండియా రేంజ్ లో విడుదలకు రెడీ అవుతున్నాయి. దాంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న డార్లింగ్ అభిమానులు ఆయన సినిమా కోసం ఈగర్ గ ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రభాస్ నటించిన సినిమాల్లో వన్ ఆఫ్ ది బ్లాక్ బస్టర్ మూవీ మిస్టర్ పర్ఫెక్ట్.. దశరద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ మూవీలో ప్రభాస్ స్టైలిష్ లుక్ లో కనిపించి ఆకట్టుకున్నాడు. కాజల్ అగర్వాల్, తాప్సి హీరోయిన్స్ గా నటించారు. ఇదిలా ఉంటే ప్రభాస్ సినిమాలో నటించి తప్పు చేశా అని ఓ నటుడు అన్నారు. ఇంతకూ అతను ఎవరో తెలుసా.? బుల్లి తెర నటుడిగా మంచి పేరు తెచ్చుకున్న నటుల్లో సాగర్ ఒకడు. మొగలిరేకులు' సీరియల్ తో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాడు సాగర్. ఇప్పుడు ఆయన హీరోగా మారి సినిమాలు చేస్తున్నాడు. సాగర్ నటిస్తున్న ది 100 సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో సాగర్ మాట్లాడుతూ.. షాకింగ్ విషయం తెలిపాడు. మిస్టర్ పర్ఫెక్ట్ సినిమాలో ప్రభాస్ స్నేహితుడిగా కనిపించాడు సాగర్. అయితే ఆ సినిమాలో తనకు సెకండ్ హీరో పాత్ర అని చెప్పారని.. తీరా సినిమా తీరా సెట్‌కి వెళ్లాక చాలా సీన్లు కట్ చేసేసి చిన్న పాత్ర చేశారని సాగర్ అన్నారు. నేను మిస్టర్ పర్ఫెక్ట్ సినిమాకు 15 రోజులు డేట్స్ ఇచ్చా.. కానీ రెండు మూడు రోజులు నాపైన సీన్స్ తీయలేదు.. అప్పుడు నేను వెళ్లి అడిగా రేపటి నుంచి ఉంటాయి అని చెప్పారు. తీరా సీన్స్ చేసే టైంలో నేను డైరెక్టర్ ను అడిగా .. కొన్నిసార్లు క్యారెక్టర్స్ మారుతుంటాయి అర్థం చేసుకోండి అని చెప్పారు. దాంతో నేను చేయను అని వచ్చేశా..



# కొత్త సినిమా అనౌన్స్ చేసిన స్టార్ బాయ్ సిద్దు.. టైటిల్ అదిరిపోయిందిగా..

'కృష్ణ అండ్ హిజ్ లీల' చిత్రంతో ఆకట్టుకున్న స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు రవికాంత్ పేరెపు కలయికలో మరో సినిమా రాబోతుంది. ఈసారి వారు 'బ్యాడాస్' అనే విభిన్న చిత్రం కోసం చేతులు కలిపారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం సిద్ధును మనం ఇంతకు ముందు ఎన్నడూ చూడని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. సిద్ధు జొన్నలగడ్డ మంచి నటుడే కాకుండా, ప్రతిభగల రచయిత కూడా అనే విషయం తెలిసిందే. 'బ్యాడాస్' సినిమాకి రవికాంత్ పేరేపుతో పాటు సిద్ధు జొన్నలగడ్డ రచయితగా వ్యవహరిస్తున్నారు. రవికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. టిల్లు పాత్రతో వినోదాన్ని పంచి, ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సిద్ధు జొన్నలగడ్డ.. ఇప్పుడు 'బ్యాడాస్'లో కొత్తగా కనిపించబోతున్నారు. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపించడమే కాకుండా.. లోతైన మరియు పరిణతి చెందిన నటనతో మెప్పించబోతున్నారు.



# టాలీవుడ్‌లో నెపోటిజం.. ఇక్కడ పనిచేయవు.. మంచు మనోజ్ కామెంట్స్!

సినిమా ఇండస్ట్రీలో ఎక్కువగా వినిపించే పదం నెపోటిజం. ఈ పదం ఇటీవల సినీ పరిశ్రమలో ఎక్కువగా వినిపిస్తోంది. ఈ పదానిరి అర్థం మరి సింపుల్‌గా చెప్పాలంటే.. తన కుటుంబం బ్యాక్‌గ్రౌండ్ అండతో స్టార్‌గా ఎదగడమే. ఒక రకంగా బంధుప్రీతి అన్నమాట. అయితే టాలీవుడ్ ఇండస్ట్రీలో కొందరు అలానే వచ్చినప్పటికీ.. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన ఎదిగిన వాళ్లు కూడా ఉన్నారు. అలా ఎదిగిన వారిలో మాస్ మహారాజా రవితేజ ఒకరు. అయితే తాజాగా నెపోటిజంపై హీరో మంచు మనోజ్ చేసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. సుహాస్ హీరోగా వస్తోన్న ఓ భామ అయ్యో రామా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు మంచు మనోజ్ మాట్లాడారు. యూట్యూబ్‌తో కెరీర్ మొదలుపెట్టి హీరో స్థాయికి చేరుకోవడం అంటే మామూలు విషయం కాదని సుహాస్‌పై ప్రశంసలు కురిపించారు. తాను కూడా నెపో కిడ్‌నే అని.. కానీ టీమ్ అంతా కష్టపడితేనే మూవీ సక్సెస్ అవుతుందని తెలిపారు. అయితే టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ ఇటీవల ఇంటర్వ్యూలో నెపోటిజం గురించి మాట్లాడారు. దీనికి కౌంటర్‌గానే మంచు మనోజ్ మాట్లాడి ఉంటారని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మంచు మనోజ్ మాట్లాడుతూ..'నేను కూడా నెప్టో కిడ్‌నే. అయితే ఇక్కడ ఆ పప్పులేం ఉడకవు. బ్యాక్ గ్రౌండ్ ఉంటేనే సినిమాల్లో వస్తారంటే అది ఒక రకంగా హెల్ప్ అవుతుంది. నేను కూడా అలానే వచ్చా. నెప్టో కిడ్‌గా చెబుతున్నా.. ఇక్కడ అలాంటివి పనిచేయవు. ఎవరైనా దేకాల్సిందే. ఒక సినిమా సక్సెస్ అనేది.. పెద్ద స్టార్ చేశారా? ఎంత డబ్బు అనేది ముఖ్యం కాదు.. సినిమా ఎప్పటికీ సినిమానే. మనస్ఫూర్తిగా మనం కష్టపడి పనిచేస్తే సినిమా సక్సెస్ అవుతుంది.' అని అన్నారు. కాగా.. మాళవికా మనోజ్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాను రామ్ గోదాల డైరెక్షన్‌లో తెరకెక్కించారు. ఈ చిత్రం ఈ నెల 11న థియేటర్లలో విడుదల కానుంది.

# '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' నుంచి శివన్న ఫస్ట్ లుక్ రిలీజ్



సప్త సాగరాలు దాటి సినిమా దర్శకుడు హేమంత్ రావు కొత్త సినిమాను ప్రారంభించాడు. కన్నడ చక్రవర్తి శివరాజ్‌కుమార్‌తో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నాడు. 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రంలో పుష్ప చిత్రంలో అలరించిన నటుడు డాలీ ధనుంజయ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. జె.ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవలే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి శివరాజ్ కుమార్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ లుక్‌లో శివన్న గన్ పట్టుకుని గుఢచారి లుక్‌లో కనిపిస్తున్నాడు. సప్త సాగరాలు దాటి లాంటి డిఫరెంట్ జానర్‌లు తర్వాత హేమంత్ రావు యాక్షన్ సినిమా చేయనుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.